ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

21-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 21 పేజీలు: 10+4 వెల: 6.50

రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక 2లో

జయలలిత ఆభరణాలకు ఆరు ట్రంకు పెట్టెలు! 5లో



## బీభత్సం సృష్టించిన ఇసుక తుఫాను

### చైనాలో పరిస్థితి విషాదకరం

**చైనా, ఫిబ్రవరి 20:** చైనాలోని షింజియాంగ్ రాష్ట్రంలో ఇసుక తుపాను విరుచుకుపడింది. కనీసం 100 మీటర్ల దూరంలోని వాహనాలు కూడా కనిపించనంత తీవ్రంగా ఇది నగరాలను కమ్మేసింది. ఆకాశం, వాతావరణం పూర్తిగా ఆరెంజ్ రంగులోకి మారిపోయాయి. దీంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు. ఇప్పటికే బలమైన గాలులతో కూడిన ఇసుక తుపాను వస్తుందని చైనా వాతావరణం శాఖ అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీచేసింది. ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పడిపోతాయని పేర్కొంది. షింజియాంగ్ ప్రావిన్స్‌లోని టుర్పాన్ నగరంలో ఈ ఇసుక తుపాన్ దెబ్బకు రహదారులపై చీకటి అలముకొంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వేలమంది వీటిల్లో చిక్కుకుపోయారు. వీరిని పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక షింజియాంగ్ పొరుగున ఉన్న షాక్సీ ప్రావిన్స్‌లో చాలా నగరాలు దుమ్ముతో కమ్ముకుపోయాయి. గుంసు ప్రావిన్‌నసలోని జ్యూకాన్ నగరం వద్ద జాతీయ రహదారిని మూసివేశారు. దాదాపు 40వేల మంది ప్రయాణికులు రోడ్డు పక్కనే ఉండిపోవాల్సి వచ్చింది.

ఇసుక తుపానుకు పొగమంచు తోడు కావడంతో పరిస్థితి దారుణంగా మారిపోయింది. పలుచోట్ల ఉష్ణోగ్రత భారీగా పడిపోయింది. ఈ తుపాను దెబ్బకు వాతావరణంలో వ్యాపించిన దుమ్ము కారణంగా చాలా మంది ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చన్న భయాలు నెలకొన్నాయి.



## కేంద్ర విద్యాసంస్థలు జాతికి అంకితం

**హైదరాబాద్, తిరుపతి, కర్నూలు, విశాఖలో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**

**ఎన్డీయే హయాంలోనే కాశ్మీర్ అభివృద్ధి**

**370 ఆర్టికల్‌పై సినిమాను స్వాగతిస్తున్నా: ప్రధాని మోడీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అందుబాటులోకి తెచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రకటించిన కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భవనాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఐఐఎం విశాఖ, ఐఐఐ టిడిఎం కర్నూల్ శాశ్వత క్యాంపస్‌లను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్‌ను వర్చువల్ మోడ్‌లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇచ్చిన >>2

# 100% సాక్షరతకే 'తోఫా'లు

- వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారులకు నగదు జమచేసిన సిఎం జగన్
- ఇప్పటిదాకా 56,194 మందికి 78.53 కోట్లు జమ



**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చదువు మనిషికి ఆలోచన శక్తిని ఇస్తుందన్నారు.అందుకే అన్ని ప్రాధాన్యత కార్యక్రమాలకు ప్రభుత్వం కనీస విద్యాజ్ఞానం ఉండే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి అక్టోబరు- డిసెంబరు-23 త్రైమాసికానికి అర్హులైన 10,132 మంది లబ్ధిదారులకు కంప్యూటర్ బటన్ నొక్కి రూ.78.53 కోట్లు జమ చేసారు.ఇప్పటి వరకు 56,194 మంది 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' లబ్ధిదారులకు రూ.427.27కోట్లు జమ చేసినట్లు తెలిపారు.రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగా చూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని, కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమం ద్వారా లబ్ధి లభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు.బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కూడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ధి రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. తమ ప్రభుత్వం కల్యాణ మస్తు, షాదీతోఫా కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత 2022 అక్టోబరు- డిసెంబరు త్రైమాసికంలో 4,536 లబ్ధిదారులకు రూ.38.18కోట్లు, జనవరి-మార్చి2023 త్రైమాసికంలో 12,132 మంది లబ్ధిదారులకు రూ.87.32 కోట్లు, ఏప్రిల్- జూన్ 2023లో 18,883 మంది లబ్ధిదారులకు రూ.141.60కోట్లు, జూలై-సెప్టెంబరు 2023 త్రైమాసికానికి 10,511 మంది లబ్ధిదారులకు రూ.81.64కోట్లు,అక్టోబరు-డిసెంబరు23 అంటే ప్రస్తుత త్రైమాసికానికి 10.132 లబ్ధిదారులకు. రూ.78.53కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో 17.709 మంది లబ్ధిదారులకు రూ.68.68కోట్లు ఇచ్చి సరిపెట్టారన్నారు. అదే తమ ప్రభుత్వం దాదాపు రెండు రెట్లు మేరకు లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించిందని ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు,ఆయా కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్సిలు, జిల్లాకలెక్టర్లు, ఆయాశాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి,వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా [illegible]న్నారు.ఎస్‌సి,ఎస్‌టీ.బీసీ.మైనార్టీలు,దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా"ను అందిస్తున్నామన్నారు.వధూవరుల వివాహమైన 30 రోజులలోపు తమదగ్గర్లోని గ్రామ/ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. వేరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" >>2

# రైతుల చర్చలు మళ్లీ విఫలం



### శంభూ సరిహద్దులో మొహరించిన రైతులు

### ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఢిల్లీ శివార్లలో హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనలతో ఢిల్లీ పరిసరాలు అట్టుడుకుతున్నాయి. పంటలకు కనీస మద్ధతు ధరపై నాల్గో దవిడత చర్చలు కూడా విఫలం కావడంతో బుధవారం ఢిల్లీని ముట్టడిస్తామని రైతు సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి. దీంతో హై అలెర్ట్ నెలకొంది. పలు వైపులనుంచి ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు వేల సంఖ్యలో బయల్దేరివెళుతున్నారు. అయితే ఢిల్లీ ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తమై రైతులను అడ్డుకుంటున్నారు.

పంజాబ్ హర్యానా సరిహద్దులోని శంభు బోర్డర్ నుంచి భారీ యంత్రాలతో రైతులు ఢిల్లీవైపు దూసుకొస్తున్నారు. బుల్‌డోజర్లు, జేసీబీలతో రైతులు రావడంతో పరిస్థితి అదుపుతప్పుతోందని కేంద్రం భావిస్తోంది. అయితే పోలీసుల బారికేడ్లు బద్దలు కొడ్తామని రైతు సంఘాలు మొడిగా ముందుకు వెళుతున్నాయి. ఈ క్రమంలో రైతుల ఆందోళనపై పంజాబ్ హర్యానా కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆందోళన చేసే హక్కు అందరికీ ఉందని,, కానీ ప్రశాంతంగా నిరసనలు చేపట్టాలని కోరింది. హైవేలపై ట్రాక్టర్లు, ట్రాలీలతో రైతులను అనుమతించొద్దని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తమకు అవసరమైన పంటలు కాకుండా ప్రభుత్వానికి నచ్చిన పంటలకు ఐదేళ్లపాటు కనీస మద్దతు ధర గ్యారంటీగా ఇస్తామని కంద్రం చెబుతోందని, లిఖితపూర్వక హామీనివ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే నాల్గో విడత చర్చలు కూడా విఫలం కావడంతో కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోకి ఎవరిని ఎంటర్ కానివ్వకుండా చర్యలు తీసుకున్నారు.

కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలను రైతు సంఘాలు అంగీకరించలేదు. దీంతో బుధవారం మరోసారి ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. తాము శాంతియుతంగానే చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతామని రైతు సంఘాలు వెల్లడించాయి. తమ డిమాండ్ల సాధనకు ఆరు రోజులుగా ఢిల్లీ శివారు శంభూ వద్ద రైతులు ఆందోళన చేస్తున్నారు. రైతు సంఘాల నేతలతో నాలుగు విడతలుగా కేంద్ర ప్రభుత్వం తరపున మంత్రులు చర్చలుజరిపారు. ఢిల్లీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆందోళన విరమించాలని, ప్రభుత్వం డిమాండ్లను పరిశీలి స్తుందని చెప్పినా రైతులు వినిపించుకోవడం లేదు. శంభూ >>2

# రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి అధికార పార్టీకి చెందిన ముగ్గురు వైఎస్సార్సీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నామినేషన్‌ల ఉపసంహారణకు తుది గడువు ముగిసింది. రంగంలో నిలిచిన వైఎస్సార్సీ అభ్యర్థులు గొల్లబాబురావు, వైవీ సుబ్బారెడ్డి,మేడా రఘునాధరెడ్డి ఏకగ్రీవమైనట్లు స్పష్టమైంది. ఇందుకు సంబంధించి ఎన్నికల అధికారి అధికార ప్రకటన చేయాల్సివుంది. రాజ్యసభలో ఇప్పుడు వైకాంగ్రెస్ పార్టీ 11 మంది ఎంపీలున్నాయి.

ఒకరకంగా ఆ పార్టీ పలు సందర్భాలో రాజ్యసభలో నిర్మాణ శక్తిగా నిలువనున్నది.ఈ పరిణామాల నేపథ్యంలో టిడిపికి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నాలుగు దశాబ్దాలుపై బడిన రాజకీయ చరిత్ర కలిగిన టిడిపి ఈ పరిస్దితి రావడం ఇదే ప్రథమం. రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్సీ అభ్యర్థులు గొల్లబాబురావు,వైవి సుబ్బారెడ్డి,మేడా రఘునాధరెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.



సిఎం జగన్‌తో రాజ్యసభకు ఎంపీలుగా ఎన్నికైన గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడి!

- అధిక ఛార్జీలతో దోచుకుంటున్న టాక్సీ డ్రైవర్లు
- ప్రీపెయిడ్ విధానానికి గ్రహణం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై అధిక ఛార్జీలు వసూలుచేసి ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంతదూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోఫణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు ఫిర్యాదు చేస్తున్నారు. నిర్ణీత ఛార్జీలు వసూలుచేసేలా, ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేలా టిటిడి, తిరుపతి జిల్లా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఏడునెలలుగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీయజమానుల ఒత్తిళ్లు, రాజకీయ నేతల ప్రోద్బలం పోలీసు అధికారులపై రావడంతోనే మిన్నకుండిపోయారనే వాదన లేకపోలేదు. తిరుమలకు దేశవిదేశాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటే వీరిలో 70శాతం మంది భక్తులు ఆర్టీసీ బస్సులు, రైళ్లలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్‌ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందురోడ్డుపై నుండి సిఆర్‌ఒ, పిఎసిలు, పద్మావతి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే 300రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధిక శాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూ కాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు!:**

తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్లాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే. భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500 వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.



మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల

## మళ్లీ సొంత గూటికి ఆళ్ల

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) మళ్లీ వైకాంగ్రెస్ గూటిలో చేరారు. సిఎం జగన్ ఆయనను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. రాజకీయాల్లో అనుహ్య నిర్ణయంతో ఒక్కసారిగా సంచలనం సృష్టించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీకి, ఎంఎల్‌ఏ పదవికి డిసెంబరులో రాజీనామా చేసారు. ఆయన ఎంఎల్ఎ పదవి రాజీనామాకు ఇంకా ఆమోదం లభించలేదు.

ఆళ్ల రాజీనామా అప్పట్లో తీవ్ర సంచలనం >>2

# ఉత్తరాంధ్ర గర్జనతో జగన్ గుండె గుబులు

## నర్సీపట్నం 'శంఖారావం'లో లోకేష్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బాబు హయాంలో ఉత్తరాంధ్రను అద్భుతంగా అభివృద్ధి చేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఒక్కటే తీసుకువచ్చారని, బాబు హయాంలో పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు తీసుకువస్తే, ఈప్రభుత్వంలో రోజుకో కుంభకోణం, రోజుకో కిడ్నాప్, రోజుకో హత్యలు జరుగుతున్నాయని టిడిపి యువనేత నారాలోకేష్ వీమర్శించారు. నర్సీపట్నం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. విశాఖపట్నం ఎంపి భార్య, కొడుకు కిడ్నాప్ అయ్యారంటే ఇక మన పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతేకాందు..రోజుకో బూకబ్జా.వైకాపాభూకబ్జాలకు వ్యతిరేకంగా మాట్లాడిన విశాఖ ఎమ్మార్వో రమణయ్యను అతికిరాతకంగా కొట్టిచంపారన్నారు. జగన్ ప్రతి సభలో తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు,ముసలోడు అంటున్నారని, రోజుతో ముసలోడు ఎవరో తేలిపోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ బస్సు నుంచి దిగాలంటే స్టూల్ వేయాలి. కొబ్బరికాయ కొట్టాలంటే రాయిని ఇద్దరు పైకి ఎత్తాలి నడుం కూడా వంగదు జగన్‌కు, జగన్‌కు బైక్ నడపడం కూడారాదు. ఆటు ఇద్దరు ఇటో ఇద్దరు పట్టుకోవాలి, గత నాలుగేళ్ల పది నెలలుగా గంట సేపు కూర్చొని ఒక్కశాఖకూడా సమీక్ష చేయలేదని విమర్శించారు. సాయంత్రం 6గంటలయితే చాలు ఇంటికెళ్లి పడుకుంటాడన్నారు. జగన్ టైం, డేట్‌నువ్వు ఫిక్స్ చేయి...తిరుమల >>2

## చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే! 5లో



మంగళవారం సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

# తెలంగాణలో ఉచిత విద్యుత్‌కు ఆంక్షలెన్నో

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణలో ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు విద్యుత్ శాఖ చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తయింది. మార్చి నెల నుండి అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమలుకు విద్యుత్ శాఖ సిద్ధం చేసిన మార్గదర్శకాల్లో పలు ఆంక్షలు, నిబంధనలు విధించినట్లు తెలియవచ్చింది. నెల వారీగా ఉచితంగా అనుమతించే వినియోగం పేరిట ( ఫ్రీ మంత్లీ కంన్జప్షన్ (ఎంఇసి)) పేరిట ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. విద్యుత్ శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు షరతులు వర్తించనున్నాయి. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున వాడిన విద్యుత్‌కు అదనంగా 10 శాతం విద్యుత్‌ను మాత్రమే గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా సరఫరా చేయనుంది. నెలకు 200 యూనిట్ల గరిష్ఠ పరిమితికి లోబడి ఈ పథకం అమలు కానుంది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబ వార్షిక విద్యుత్ వినియోగం 960 యూనిట్లు అయితే, సగటున నెలకు 80 యూనిట్లు వాడినట్లు నిర్ధారిస్తారు. దీనికి అదనంగా మరో 10 శాతం అంటే 8 యూనిట్లును కలిపి గరిష్ఠంగా 88 యూనిట్ల కరెంటును మాత్రమే ఆ కుటుంబానికి ఉచితంగా సరఫరా చేయనున్నారు. 88 యూనిట్లకు మించి వాడిన విద్యుత్‌కు సంబంధిత శ్లాబ్‌లోని రేట్ల ప్రకారం బిల్లులు వసూలు చేయనున్నారు. ఒక వేళ 2022-23లో సగున నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినట్లయితే ఇక పథకం వారికి వర్తించదు. ఈ విధంగా వార్షిక విద్యుత్ వినియోగం 2,400 యూనిట్లు మించిన వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారు. ఇక నెలకు అనుమతించిన పరిమితి (ఎంఈసీ) మేరకు ఉచిత విద్యుత్‌ను వాడిన వినియోగదారులకు జీరో బిల్లులను జారీ చేయనున్నారు. అంటే వీరు ఎలాంటి చెల్లింపులూ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక వేళ వినియోగం అనుమతించిన పరిమితికి మించినా, గరిష్ఠ పరిమితి 200 యూనిట్ల లోపే వాడకం ఉండాలి. ఇప్పుడు కూడా అదనంగా వాడిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును సంబంధిత టారిఫ్ శ్లాబు ప్రకారం జారీ చేశారు. అదే నెల వినియోగం 200 యూనిట్లకు మించితే మాత్రం వాడిన మొత్తం కరెంట్‌కు బిల్లును యదాతథంగా జారీ చేస్తారు. ఇటువంటి వారికి ఎలాంటి ఉచితం వర్తించదు. కాగా విద్యుత్ బిల్లులు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సిన వినియోగదారులకు గృహ జ్యోతి పథకం వర్తించదు. బకాయిలన్నీ చెల్లించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింప చేస్తారు. గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బిల్లులను చెల్లించకుండా బకాయి పడిన వారికి సైతం పథకాన్ని నిలుపుదల చేస్తారు. బిల్లులు చెల్లించిన తదుపరే మళ్లీ పునరుద్ధరిస్తారు. ఇదే సమయంలో పరిమితికి లోబడి యూనిట్లు వాడిని ఒక కుటుంబంలో ఒక కనెక్షన్‌కు మాత్రం ఉచితాన్ని అందించనున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి తదుపరి విడిపోయి ఒకే ఇంట్లో వేర్వేరు విద్యుత్ కనెక్షన్లతో ఉన్నా వారిలో ఒక్కరికి మాత్రమే దీన్ని వర్తింప చేయనున్నారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 1,09,01,255 దరఖాస్తులు రాగా, ఇందులో 64,57,891 దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానమైన తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉన్నారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నిర్ధారించింది. వీరిలో 34,59,585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండటంతో, వీరికి తొలి విడతగా ఉచిత కరెంట్‌ను వర్తింప చేయనున్నారు.

# 100% సాక్షరతకే 'తోఫా'లు

>> చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే, అదే కులంలో వివాహాలు చేసుకున్న వధువులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్ళికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు. 17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ..68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందనా న్నరు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని, కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్‌టి వధువు పెళ్లికి రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకునే ఎస్టి వధువుకు 1.20లక్షలు, బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు, బిసి వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు, మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష, విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసగోపాకృష్ణ (వేణు), సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్,, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ పలు జిల్లాల నుంచి లబ్దిదారులు సిఎం జగన్‌తో మాట్లాడారు.

# రైతుల చర్చలు మళ్లీ విఫలం

>> సరిహద్దులో బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన రైతులు వేల సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. రైతులతో చర్చలు విఫలమైన నేపథ్యంలో హర్యానాలో ఇంటర్నెట్ సేవలపై విధించిన నిషేధాన్ని పొడిగించారు. ఇంటర్నెట్, ఎస్ఎంఎస లపై కూడా నిషేధం అమలు చేస్తున్నారు. రైతులు ఢిల్లీఓకి ఎంటర్ కాకుండా శంభూ బార్డర్ వద్ద పెద్ద ఎత్తున భద్రతా దళాలు మోహరించాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



మంగళవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ థామి అయోధ్యలోని రామాలయం సందర్శించిన దృశ్యం

# రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్, ఫిబ్రవరి :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బిజెపి నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహర గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురు మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. లోక్‌సభ ఎంపీగా 6పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కుచెందిన జైపూర్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా సోనియా సోనియా 2006 నుంచి రాయ్‌బరేలీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమేథీలో రాహుల్ ఓడిపోయినప్పటికీ సోనియా రాయబరేలీ స్థానాన్ని గెలుచుకొని ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుచుకున్న ఏకైక స్థానంగా నిలిచింది.

# నేటినుండి మేడారం మహాజాతర

## గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు




**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర మొదలుకానుంది. కోట్లాదిమంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకువచ్చేందుకు ఇక్కడి నుండి వేరువేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్దరాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలుదేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌పార్టీ మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం 4 గంటలకు పయనమై పస్ర నుండి వడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడ నుండి 5 -6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ఠ చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ఠ జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

**మరుసటి రోజు సమ్మక్క ఆగమనం**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్ధమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురుచూస్తారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:20/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 966820
2nd Prize Rs.7000/- 30396
3rd Prize Rs.3500/-
12371 27321 37133 78564 79962
81875 84608 88906 89235 95853
4th Prize Rs.200/-
0066 2409 2799 3982 4194 4460 7840
9448 9875 9987
5th Prize Rs.100/-
0705 1561 4760 4794 5115 5191 5628
5862 6716 7862
6th Prize Rs.50/-
0023 1321 2104 3847 5455 6914 8729
0158 1342 2385 3923 5585 6997 8995
0225 1345 2444 3970 5731 7199 9046
0380 1410 2654 4180 5770 7399 9171
0489 1548 2726 4232 5813 7409 9361
0595 1644 2832 4270 5815 7455 9386
0617 1671 3025 4283 5841 7470 9466
0785 1696 3115 4288 5902 7597 9705
0851 1788 3178 4329 6103 7725 9764
0879 1852 3224 4547 6159 8174 9994
0998 2029 3294 4765 6193 8287
1145 2036 3457 5007 6202 8444
1210 2041 3602 5008 6437 8505
1215 2045 3624 5299 6463 8652
1261 2088 3638 5391 6640 8693

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 215497
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
00204 03125 05714 10597 22468
23980 35474 85522 88846 91981
4th Prize Rs.200/-
1767 2243 2876 3310 3349 3362 4092
4963 6427 7964
5th Prize Rs.100/-
0985 1865 2001 2603 4045 4232 5400
6331 7098 8845
6th Prize Rs.50/-
0051 1470 2781 4526 5435 6680 8391
0102 1497 2871 4528 5505 6788 8701
0111 1552 2901 4599 5689 6832 8706
0281 1827 3030 4602 5719 6987 8715
0456 2104 3339 4895 5755 7036 8818
0646 2105 3445 5028 5793 7460 8830
0683 2165 3496 5146 6209 7574 9284
0715 2217 3706 5153 6244 7669 9767
0859 2279 3750 5188 6360 7692 9777
1047 2433 3846 5191 6488 7731 9893
1109 2449 3960 5299 6506 7941
1114 2584 3989 5301 6520 7951
1120 2666 4179 5311 6546 8015
1277 2699 4262 5343 6578 8201
1427 2701 4468 5351 6583 8205

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:20/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 678246
2nd Prize Rs.7000/- 18526
3rd Prize Rs.3500/-
16305 21586 30360 50237 59015
62274 66669 80232 97670 98577
4th Prize Rs.200/-
2333 3577 4149 6530 6918 7239 8404
9277 9618 9947
5th Prize Rs.100/-
0633 2656 2930 4748 6361 6757 7630
8803 9029 9992
6th Prize Rs.50/-
0036 1479 2560 4191 6047 7277 8750
0095 1591 2648 4223 6174 7321 8929
0300 1623 2687 4499 6181 7417 8953
0307 1629 3044 4532 6329 7522 9107
0482 1674 3385 4669 6448 7536 9414
0507 1720 3448 4726 6560 7561 9513
0523 1728 3486 4813 6596 7897 9520
0559 1816 3545 4879 6605 7899 9522
0735 1835 3591 4984 6615 7954 9653
0748 1909 3739 4999 6694 8116 9862
0808 2034 3810 5525 6886 8221
1242 2177 3869 5582 6974 8224
1271 2191 3935 5793 6979 8614
1371 2408 4042 5799 6995 8690
1441 2499 4046 5993 7064 8742

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 154573
2nd Prize Rs.7000/- 64835
3rd Prize Rs.3500/-
06444 12008 56163 57191 66141
69759 84370 85597 86097 92225
4th Prize Rs.200/-
1387 1620 2868 3230 4450 5900 5981
7518 7639 8816
5th Prize Rs.100/-
1734 2873 6000 6040 7010 7471 7649
7817 9428 9652
6th Prize Rs.50/-
0193 2077 3502 4715 5686 6909 9000
0235 2099 3505 4745 5798 6924 9082
0258 2173 3524 4756 5855 7154 9199
0426 2333 3676 4775 5917 7531 9315
0567 2340 3695 4792 5982 7631 9461
0611 2366 3716 4821 5997 7914 9518
0808 2540 3829 4986 6005 7943 9585
1151 2659 3991 5101 6053 7946 9670
1269 2724 4092 5191 6310 8180 9710
1377 2903 4197 5267 6458 8270 9969
1384 2910 4258 5364 6464 8345
1417 2978 4451 5368 6550 8455
1462 3250 4551 5469 6657 8657
1551 3310 4571 5484 6682 8798
1652 3431 4649 5536 6877 8885

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 333340
2nd Prize Rs.7000/- 86161
3rd Prize Rs.3500/-
03229 04306 07176 39862 47763
63100 69137 84762 87006 98995
4th Prize Rs.200/-
1172 2526 3150 3741 4562 4966 5326
5411 7792 8230
5th Prize Rs.100/-
0061 2597 5026 5156 5468 6048 7290
7496 7621 7756
6th Prize Rs.50/-
0066 1218 2969 4134 6281 7925 8875
0073 1360 3017 4456 6284 7953 9046
0268 1471 3134 4478 6306 8046 9078
0342 1649 3233 4543 6418 8123 9116
0444 1846 3291 4768 6520 8175 9291
0501 1915 3366 4812 6702 8259 9540
0559 1967 3396 4832 6753 8346 9597
0803 2034 3425 4838 6799 8380 9627
0825 2134 3491 4909 7217 8391 9645
0919 2235 3531 5229 7271 8413 9650
0962 2289 3584 5252 7282 8414
0978 2333 3656 5706 7368 8427
1040 2549 3728 5908 7403 8455
1054 2640 3872 6256 7477 8712
1056 2834 4125 6266 7865 8738

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 583605
2nd Prize Rs.7000/- 20632
3rd Prize Rs.3500/-
04522 18223 22944 26622 30917
36044 64498 67228 79466 86510
4th Prize Rs.200/-
3769 4615 5276 7220 7258 7530 8190
9161 9578 9788
5th Prize Rs.100/-
0586 2021 3088 3112 4070 5671 5898
8574 8808 9169
6th Prize Rs.50/-
0236 1311 3271 4572 6088 7554 9160
0309 1355 3308 4604 6099 7581 9186
0324 1815 3420 4631 6106 7738 9364
0340 1822 3482 4833 6238 7812 9407
0366 1907 3668 4864 6285 7924 9419
0390 2139 3844 4870 6315 8080 9453
0411 2223 3872 4913 6458 8288 9510
0512 2381 3929 5245 6641 8338 9881
0760 2501 3970 5455 6648 8345 9890
0805 2740 3992 5553 6743 8399 9906
0825 2930 4151 5602 6803 8434
1048 2940 4343 5796 6929 8754
1114 3014 4392 5877 7261 8798
1234 3033 4480 5888 7280 8929
1258 3208 4562 5996 7510 9095

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 415773
2nd Prize Rs.7000/- 76068
3rd Prize Rs.3500/-
02664 11873 25574 33489 41797
54413 70028 85453 92658 93129
4th Prize Rs.200/-
1956 2140 3373 3950 6194 8163 8208
9081 9325 9588
5th Prize Rs.100/-
0010 0476 1465 3003 3052 3788 5114
6596 8301 9766
6th Prize Rs.50/-
0158 2352 3402 4202 6033 7341 9330
0252 2374 3480 4498 6051 7407 9347
0588 2380 3546 4565 6108 7482 9512
0677 2464 3549 5023 6133 7532 9517
0867 2506 3597 5072 6289 7646 9548
0948 2551 3609 5125 6378 7800 9556
1138 2618 3659 5150 6618 7954 9574
1332 2638 3761 5196 6623 7957 9625
1376 2669 3803 5209 6625 8253 9892
1379 2710 3813 5292 6748 8262 9978
1679 2772 3853 5328 6847 8748
1928 3019 3959 5387 6864 8863
2055 3325 4111 5411 6944 8967
2160 3348 4124 5508 7299 9193
2340 3354 4175 5637 7301 9278

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 859276
2nd Prize Rs.7000/- 89715
3rd Prize Rs.3500/-
05452 13038 13323 42258 61275
65690 70760 73135 80053 85675
4th Prize Rs.200/-
1716 2980 4242 4396 5855 5935 5970
6572 7729 7954
5th Prize Rs.100/-
0826 1446 3265 4042 4361 5878 6509
6855 7321 8546
6th Prize Rs.50/-
0031 1276 2318 4061 5582 7180 8988
0107 1302 2381 4115 5660 7351 9010
0231 1421 2394 4121 5666 7387 9013
0308 1510 2399 4185 5778 7396 9229
0318 1600 2426 4261 5838 7477 9328
0335 1612 2608 4446 6009 7530 9334
0403 1715 2628 4580 6132 7561 9488
0574 1724 2892 4604 6156 7845 9547
0608 1838 2942 4704 6359 7914 9826
0631 1887 3034 4719 6551 8129 9912
0835 1896 3150 4976 6770 8253
1003 1981 3212 5160 6838 8456
1064 2072 3442 5280 6907 8576
1158 2209 3589 5323 7000 8740
1198 2315 3919 5415 7066 8749

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:20/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 743542
2nd Prize Rs.7000/- 24322
3rd Prize Rs.3500/-
05687 40847 48992 50566 55359
58130 61262 68527 79326 88006
4th Prize Rs.200/-
0589 1078 2926 5085 5779 6596 7606
8576 9638 9686
5th Prize Rs.100/-
0111 0244 2072 2519 4047 5401 5777
7710 8012 9928
6th Prize Rs.50/-
0011 1499 2484 4043 5373 6923 8597
0108 1615 2509 4164 5389 6991 9132
0162 1618 2566 4368 5577 7003 9323
0261 1713 2735 4371 5787 7030 9378
0279 1804 2774 4602 5791 7092 9401
0367 1856 3016 4650 5802 7145 9643
0378 1959 3083 4886 5878 7205 9712
0460 2079 3467 4970 6172 7459 9722
0578 2088 3499 5110 6258 7611 9760
0618 2208 3706 5184 6279 7711 9867
0793 2256 3737 5235 6435 7840
0830 2351 3773 5238 6483 7977
1008 2373 3800 5249 6576 8045
1205 2459 3942 5351 6669 8162
1378 2474 3977 5361 6763 8315

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 156691
2nd Prize Rs.7000/- 36184
3rd Prize Rs.3500/-
09172 12121 15572 33948 39294
41150 43273 56650 67819 83347
4th Prize Rs.200/-
0517 0939 1869 3463 3581 5058 6727
6832 7655 7740
5th Prize Rs.100/-
0711 0976 1554 1565 1756 5632 6278
6418 6628 7252
6th Prize Rs.50/-
0069 1353 2677 4345 5635 7696 9248
0259 1398 2765 4447 5644 7727 9283
0286 1422 2975 4568 5789 7764 9336
0390 1546 3328 4780 5870 7805 9341
0486 1679 3399 4781 5995 7927 9399
0527 1709 3549 4790 6114 7986 9470
0560 1776 3614 4796 6381 8116 9527
0852 1890 3772 4811 6699 8515 9627
0870 1956 3821 4940 6780 8651 9653
0942 2081 3879 4954 6963 8753 9681
0960 2215 3923 5092 7092 8831
0978 2258 3978 5249 7196 8937
1015 2540 3985 5354 7303 9134
1025 2622 4217 5515 7351 9179
1117 2669 4249 5615 7644 9209

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:20/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 638335
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
16322 27731 38916 49531 51684
62343 73325 73944 84365 95382
4th Prize Rs.200/-
1145 1222 3053 3453 3669 4584 5678
6451 6962 9545
5th Prize Rs.100/-
3698 4108 4857 5271 5584 6676 7100
7991 8828 9408
6th Prize Rs.50/-
0077 1394 2516 3926 5169 6843 8971
0191 1422 2547 3952 5364 6888 9364
0379 1508 2548 4132 5417 6913 9375
0683 1526 2559 4271 5593 7028 9376
0734 1528 2643 4285 5754 7206 9419
0746 1596 2661 4497 5842 7366 9458
0769 1674 2840 4501 6111 7537 9463
0858 1685 2947 4614 6129 7936 9615
1019 1842 2951 4637 6222 7959 9825
1152 1943 3270 4685 6262 8025 9865
1241 2124 3271 4693 6331 8189
1248 2128 3399 4760 6497 8262
1306 2144 3484 4806 6757 8297
1328 2219 3618 4841 6766 8826
1380 2471 3732 5086 6817 8865

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 126735
2nd Prize Rs.7000/- 72750
3rd Prize Rs.3500/-
15655 26296 26911 37235 48689
59786 61604 72217 83150 94656
4th Prize Rs.200/-
0363 1309 2490 3927 4384 4917 5503
6875 8160 9061
5th Prize Rs.100/-
1700 2444 3331 4290 4647 4730 8386
9543 9639 9820
6th Prize Rs.50/-
0003 1588 2922 4851 6257 7581 9097
0208 1800 3081 4951 6374 7825 9158
0236 1831 3282 5102 6530 7862 9394
0350 1996 3314 5475 6827 7865 9425
0358 2003 3463 5514 6893 7934 9494
0424 2057 3490 5570 6934 8010 9618
0562 2108 3671 5621 6938 8108 9675
0984 2471 3960 5622 7169 8138 9695
1243 2493 3996 5703 7211 8243 9769
1300 2602 4119 5864 7221 8394 9957
1334 2729 4205 6017 7388 8471
1403 2733 4256 6029 7397 8514
1428 2795 4466 6156 7412 8820
1497 2901 4572 6231 7530 8833
1566 2904 4805 6234 7569 8951

# విద్యా సంస్థలు జాతికి అంకితం

>> మాట నిలబెట్టుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు. ప్రధాని మోడీ జమ్మూ పర్యటన విజయవంతమైంది. పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక శిక్షణ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. 2024కు ముందు జమ్మూకాశ్మీర్‌లో నాలుగు మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 12 కాలేజీలకు పెంచామన్నారు. దీనితో 500సీట్ల నుంచి 1300సీట్లకు పెరిగాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌ను అభివృద్ధిచేసి తీరుతామన్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా ఆర్టికల్ 370 గురించి మరోసారి ప్రస్తావన తెచ్చారు. ఆ ప్రాంతంలో చోటుచేసుకున్న అభివృద్ధి, వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో మమేకమయ్యారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానున్నట్లుగా తాను విన్నట్లుగా పేర్కొన్నారు. ఇది మంచి విషయమని ఆయన తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయుక్తమవుతుందన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధాన అడ్డుగోడగా ఉండేదని అన్నారు. దీనిని బీజేపి తొలగించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో పయణిస్తుందన్నారు. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజల రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని అన్నారు. వారసత్వ రాజకీయాలపై ఆయన మండిపడ్డారు.

# జగన్ గుండె గుబులు

>> కొండనో, ఇక్కడున్న రామతీర్థం కొండనో నువ్వు డిసైడ్ చేయి. చంద్రబాబునాయుడు వస్తారు ఇద్దరిలో ఎవరు ముందుంటారో చూద్దాం. ఎవరు ముసలోడో తేలిపోతుందని ఛాలెంజ్ విసిరారు. ఆయన నాడు-నేడు అంటే చాలా మంది ఆశ్చర్యపోయారు. 32 వేల పాఠశాలల్లో పనులు ప్రారంభించి ఆపేశారని, జగన్ ఓ మెంటలోడని...మనం కట్టిన భవనాలు, పాఠశాలకు రంగులేసి ఏదో ఈయన పొడిచినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. మన పిల్లలకు విద్య దూరం చేసారని ఆరోపించారు. అన్ని పాఠశాలలు కలిపి మన దగ్గరకు తీసుకువస్తాడంట. 117 జివొ తీసుకువచ్చి ఉపాధ్యాయులకు పోస్టులు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కూల్స్ డ్రాపౌట్స్‌లో దక్షిణ భారతదేశంలోనే మన రాష్ట్రం ఒకటో స్థానంలో ఉంది. భారతదేశంలో 12.6 శాతం ఉంటే ఎపిలో 16.3 శాతంఉందన్నారు. గతేడాదిలో లక్షా 73 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకుండా ఆగిపోయారు. ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాఠశాలలు కట్టారు. ప్రహరీగోడలు నిర్మించారు, మరుగుదొడ్లుకట్టారు. ఏకంగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు కూడా తీసుకువచ్చారు. మేం వస్తే 117జిఒ రద్దుచేసి, విద్యను ప్రతి గడపకు తీసుకువెళ్తాం. అన్న ఎన్టీఆర్, చంద్రబాబుకలిసి లక్షా 75 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసాం. టిడిపి-జనసేన ప్రభుత్వంలో పెండింగ్ పోస్టులన్నీ డిఎస్సీ ద్వారా భర్తీచేస్తామన్నారు.

# మళ్లీ సొంత గూటికి ఆళ్ల

>> కలిగించింది. వ్యక్తిగత కారణాలతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెలువరించారు. సిఎం జగన్ తాను ఆశించిన రీతిలో మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతర పరిణామాల్లో షర్మిల తన కుమారుని వివాహ నిశ్చితార్థానికి తన అన్న సిఎం జగన్ శుభలేఖ ఇవ్వడానికి వచ్చారు. ఆమె వెంట ఆళ్ల సిఎం జగన్ దగ్గరకు వెళ్లారు. అనంతర పరిణామాల్లో షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎందుకనో నెల తిరిగి, తిరిగక ముందే ఆర్కే మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నారు. ఆయన పార్టీకి చెందిన ఎంపీ అయోధ్యరెడ్డి తదితరులతో కలిసి సిఎం జగన్‌ను కలిసారు. సిఎం జగన్‌ను కలిసిన తరువాత ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని పార్టీ నిలబడెతుందన్నారు. ఆ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు. నారా లోకేష్‌కు రెండవసారి పరాజయం తప్పదన్నారు. అనుకోని కారణాలు, ఇతరంశాలతో తాను రెండునెలలు పార్టీకి దూరంగా ఉన్నానన్నారు. తనకు వైఎస్ కుటుంబం అంటే అభిమానం అన్నారు. వైఎస్ జగన్ మాత్రమే ముఖ్యమంత్రిగా పేద ప్రజలందరికి న్యాయం చేస్తానన్నారు. అప్పటికి, ఎప్పటికి సిఎం జగన్ తన పట్ల చూపిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు. తాను ఆయనతోనే ఇక ఉంటానన్నారు. ఎపిలో జగన్ తిరిగి సిఎం కావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175, వైనాట్ 25 ఎంపీ అనే రీతిలో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 21-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ 11:28 , పునర్వసు మ 2:17
వ,రా 11:05 -12:51,
దు:మ 12:06 - 12:53,
శుభసమయం –
రాహుకాలం - మ .12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రయ విక్రయాల్లో లాభాలు కాంట్రాక్టులు పొడిగింపు సఫలం.

**వృషభ:** చర్చలు సఫలీకృతం. అవసరాలకు ధనం అందుతుంది.

**మిథునం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. క్రయ జయం.

**కర్కాటకం:** మానసిక ప్రశాంత దూరం అవుతుంది ఆలోచనలు వేధిస్తాయి.

**సింహం:** నూతన ప్రణాళికలు ఫలిస్తాయి. ప్రేమ వివాహాలు కుదురుతాయి.

**కన్య:** ఆరోగ్య విషయం లో మెలకువలు అవసరం. కొత్త స్నేహాలు.

**తుల :** కోర్టు వ్యవహారాలు అనుకూలం, ఆస్తి లాభం. రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**వృశ్చికం:** అధికారులతో జాగ్రత్త. చర్చలు సఫలం.

**ధనుస్సు:** ప్రయాణాలు కలిసి వస్తాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు.

**మకరం :** నూతన ప్రణాళికలుతో లాభాలు పొందుతారు. వస్త్ర లాభం

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సంతాన పురోగతి.

**మీనం :** కార్య జయం. కొత్త విద్య అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్



# దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో మంగళవారం అంగరగ వైభవంగా భక్తి శ్రద్ధలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఓ నాగేశ్వరరావులు పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండువగా భక్తులు దర్శించుకుంటుండగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరువీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాథన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చిత) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్దకు చేర్చారు.అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు చుట్టుపక్కల ప్రజల హారతులందుకున్న స్వామి అమ్మవార్లను తరువాత ఆలయానికి చేర్చారు.

**ఏడాదిలో ఒక్కరోజూ . . . భీష్మఏకాదశి నాడు :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నెల నెలా ఒక ఉత్సవంతో పాటు ప్రతి పౌర్ణమికి అలయం లోపల ఉయ్యాల సేవ, అలాగే అమావాస్యకు గ్రామోత్సవం నిర్వహించటమే కాకుండా భక్తుల సౌకర్యార్థం నంది సేవను ఏర్పాటు చేశారు. ఇక ఏడాదిలో ఒక్కరోజే లోబావి ఉత్సవం , వైష్ణవ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితి. అలాగే భీష్మఏకాదశి నాడు విజ్ఞానగిరి వద్దకు స్వామిఅ మ్మవార్లను చేర్చి అక్కడ పూజలు, హాజతులిచ్చి చుట్టుపక్కల ప్రజలకు దర్శన భాగ్యం కల్పించటం జరుగుతుంది.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామి అమ్మవార్లను ఇక్కడకు చేర్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ చక్కటి ఏర్పాట్లను చేపట్టారు.ఆర్జి నుంచి మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేశారు. ఇక్కడ పండగ వాతావారణం కల్పించారు.సగం పట్టణం భక్తి భావంతో మోకరిల్లి పూజలు జరుపుకున్నారు. ఉత్సవంతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం సాగింది.

# కృష్ణాబోర్డు పరిధిపై విచారణ ఏప్రిల్ 30కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) పరిధి అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.విద్యుత్తు కేంద్రాలను కెఆర్ఎంబీ పరిధిలోకి తీసుకుని రావాలని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో కీలకంగా ప్రస్తావించింది.ఈ అంశాలపూ వచ్చే ఏప్రిల్ 30న తుది వాదనలు వింటామని కేసు విచారణను చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో కేఆర్ఎంబీ వ్యవహరించిన విధానాలు,విద్యుత్తు కేంద్రాలకు సంబంధించిన మార్గనిర్దేశకాలు, నిర్లక్ష్యదోరణిని ఏపీ సుప్రీం కోర్టులో సూటిగా ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు పలు అంశాల్లో కెఆర్ఎంబీ పొంతనలేని రీతిలో వ్యవహరించిందని అభియోగించింది,అయితే ఏపీ వాదనలకు ప్రతి వాదనలు చేయలేని పరిస్థితుల్లో సుదీర్ఘ వాదనలు కోసం విచారణ వాయిదా వేయాలని తెలంగాణా ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు.దీనిపై ఏపీ ప్రభుత్వ న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు,తెలంగాణా వాదనలు వినేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ప్రతివాదనలు సిద్ధ మన్నారు. రెండు ప్రభుత్వాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత విచారణను సుప్రీం కోర్టు ధర్మాపరం వాయిదా వేసింది.

# తిరుమల సమాచారం

## విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** భీష్మ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపై విష్ణుసహస్ర నామ స్తోత్ర అఖండ పారాయణం చేపట్టారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విష్ణుసహస్రనామస్తోత్రం 108 శ్లోకాలను మూడుదఫాలు పారాయణం చేశారు. లోక కల్యాణం కోసం తిరుమలలో విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని టిటిడి వేదపండితులు పారాయణం చేస్తున్నారు. మంగళవారం అఖండపారాయణం లో భాగంగా తిరుమల వేదవిజ్ఞాన పీఠం ఆచార్యులు కోగంటి రామానుజాచార్యులు, మారుతి, అనంతగోపాలకృష్ణ అఖండ పారాయణం చేశారు. మొదట శ్రీగురు ప్రార్థనతో సంకల్పం చెప్పారు. భీష్మాచార్యులు విష్ణసహస్రనామాన్ని ధర్మరాజుకు వివరించగా మహావిష్ణువు ఆమోదించారని, ఈ పారాయణం వల్ల విశేష ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాల ఐతిహ్యం. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు వందే కృష్ణం నామోచ్చరణ చేశారు.

## రూ.43లక్షలు టిటిడి ట్రస్టులకు విరాళాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలైన భక్తులు విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం కర్నాటక బెంగుళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్‌జైన్ టిటిడి ట్రస్టులకు 43లక్షలు రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఉదయం తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందించిన డిడిలలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు 33.33లక్షలు రూపాయలు, ఎస్వీబిసి ట్రస్టుకు 10.11లక్షలు రూపాయలు వినియోగించాలని కోరారు.

## మార్చి 8నుండి జూబ్లీహిల్స్ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8వతేదీ నుండి 16వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగ నున్నాయి. ఈ ఉత్సవాలకు మార్చి 7వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. తొమ్మిదిరోజులపాటు అంగరంగవైభవంగా జూబ్లీ హిల్స్ లోని స్వామివారి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు, రాత్రి 8గంటల నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 17వతేదీ సాయంత్రం 3గంటల నుండి 5గంటల వరకు పుష్పయాగం జరిపిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో వాహనసేవలు జరిగే వివరాలు... మార్చి 8వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, మార్చి 09 వతేదీ శనివారం ఉద యం చిన్నశేషవాహనం, రాత్రి హంస వాహ నం,10 వతేదీ ఆదివారం ఉదయం సింహ వాహనం ,రాత్రిముత్యపు పందిరి వాహనం, 11న సోమవారం ఉదయం కల్పవృక్షవాహనం ,రాత్రి సర్వభూపాలవాహనం,12న మంగళ వారం ఉదయం (పల్లకీఉత్సవం) మోహానీ అవతారం, రాత్రి గరుడసేవ , 13న బుధ వారం ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనం,14 గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహ నం, 15 శుక్రవారం ఉదయం రథోత్స వం, రాత్రి అశ్వవాహనం, 16న శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావ రోహ ణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జూబ్లీహిల్స్ ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పాలన

### అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం - తెలంగాణ మంత్రి పొంగులేటి



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీని గెలిపించి అధికారం ఇచ్చారని, వారి విశ్వాసాన్ని చూరగొనేలా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలంగాణా మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని, అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,మంత్రులు ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి మంచి పరిపాలన సాగిస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి నిర్ణయాన్ని వారికి అన్ని విధాలా ఆదుకునేలా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణా రాష్ట్రప్రజలతో బాటు తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.కుటుంబసభ్యులతో కలసి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నంది గోశాలను సందర్శించిన భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారంఉదయం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా బేటరాయణహళ్లి గ్రామంలోని నంది గోశాలను సందర్శించారు.. ఈసందర్భంగా గోమాతలకు పూజలు చేశారు.. గోసేవ అనంతరం, గోశాల నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. గోమాతలకు అందుతున్న ఆహారం, సౌకర్యాలపై ఆరా తీశారు.. ఈసందర్భంగా గోశాల నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు.

# కుటుంబకలహాలతో విజయవాడ భక్తుడు ఆత్మహత్యాప్రయత్నం

### - సకాలంలో స్పందించిన తిరుమల సిఐ సత్యనారాయణ

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తమ కష్టాలు స్వామితో మొరపెట్టుకుని సంతోషజీవితం గడుపుదామని వచ్చిన ఓ భక్త బృందంలోని దంపతులు చివరకు స్వామివారి చెంత విబేధాలతో, భర్త ఆత్మహత్యాప్రయత్నానికి పాల్పడేందుకు సిద్ధమయ్యాడు. అయితే విషయం తెలుసుకున్న తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణ తమ సిబ్బందితో సకాలంలో అక్కడకు చేరుకుని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని కాపాడారు. వివరాలిలా....విజయవాడకు చెందిన సాయిహర్ష(32) కుటుంబసభ్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలో సప్తగిరి రెస్ట్‌హౌస్‌లో గదిని తీసుకున్నారు. రాత్రి కుటుంబసభ్యులతో కలసి ఏడుకొండలవాని దర్శనం చేసుకున్నారు. తిరిగి గదికి వచ్చారు. ఆ సమయంలో భార్యభర్తల మధ్య చిన్నపాటి విషయంగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో అతని భార్య గదినుండి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన హర్ష జీవితంపై విరక్తితో కాలినడకదారిలో తిరుపతికి చేరుకునేందుకు బయలుదేరాడు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అవ్వాచారికోన వద్దకు చేరుకున్నాడు.అప్పటికీ భార్య ఆచూకీ సమాచారం లేకపోవడంతో ఇక జీవితం వద్దని నిర్ణయించుకుని లోయలో దూకి ఆత్మహత్యా ప్రయత్నానికి ప్రయత్నించాడు. దానికంటే ముందుగా అక్కడ ఉన్న టిటిడి సూచనల బోర్డుల్లోని తిరుమల 2 టౌన్ సిఐ సత్యనారాయణ ఫోన్‌నంబర్‌కు విషయం చెప్పాడు. లోయలో దూకేస్తున్నానని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన సిఐ సత్యనారాయణ సమాచారాన్ని సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి అందజేసి విజయవాడ వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోగలిగారు. అవ్వాచారి కోన వద్దకు చేరుకున్న పోలీసులు హర్షను పట్టుకుని తిరుమలకు తీసుకెళ్ళారు. అక్కడ అతని కుటుంబసభ్యులకు అప్పగించడంతో పోలీసుల సమయస్ఫూర్తిని, కుమారుడి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఒకింత ఆనందం వ్యక్తం చేశారు.



## నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్థసారధి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఏలూరు పార్లమెంట్, నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్ధసారధిని నియమించటమైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటనలో తెలిపారు.

# మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్‌రెడ్డి

### - సిటిజన్‌షిప్ ఎమెండ్‌మెంట్ యాక్ట్‌కు బేషరుతుగా పార్లమెంట్‌లో మద్దతు పలికింది నిజం కాదా?

### -ఎన్నికల వేళ మైనారిటీల ఓట్లకోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలు -'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ ధ్వజం



**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సెక్యులర్ భావాలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు పార్లమెంట్‌లో సపోర్టు చేశామని విజయసాయిరెడ్డి మాట్లాడటం అబద్ధమని, మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని, టిడిపిని నమ్మొద్దు అని విజయసాయిరెడ్డి మాట్లాడటం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా ఉందని శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ అన్నారు.. భాజపాతో పొత్తు కోసం జగన్ చేయని ప్రయత్నం లేదన్నారు. అవినీతి నేరాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వైకపాతో పొత్తుఉ భాజపాతో సహా అన్ని పార్టీలు విముఖత చూపుతున్నాయనేది నిజం అని అన్నారు.. భాజపా ఏ బిల్లు ప్రవేశపెట్టినా వ్యతిరేకించమని సాక్షాత్తూ విజయసాయిరెడ్డి 2019 డిసెంబర్20న పార్లమెంట్‌లో వ్యాఖ్యలు చేశారని షరీఫ్ గుర్తు చేశారు. గడచిన అయదేళ్లలో భాజపా ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులను జగన్‌రెడ్డి సమర్థించారని అన్నారు.. ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సిఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ) బిల్లు ప్రవేశపెట్టినపుడు ముస్లీంల మనోభావాలను పట్టించుకోకుండా స్వార్థప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మరీ బేషరతుగా మద్దతు తెలిపారని అన్నారు.. ఎన్నికల సమయంలో మైనారిటీల ఓట్ల కోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలకు తెర తీస్తున్నారని షరీఫ్ ధ్వజమెత్తారు. గడచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో మైనారిటీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, మైనారిటీ సబ్‌ప్లాన్‌ను నీరుగార్చారని అన్నారు. షాదీతోఫా పథకానిని అటకెక్కించారని ధ్వజమెత్తారు. రంజాన్ తోఫాను రద్దుచేశారని ఆయన గురు చేశారు. హజ్ హౌస్‌ల నిర్మాణాలను నిలిపి వేశారని అన్నారు. మసీదుల, షాదీఖానాలకు నిధులు విడుదల చేయలేదన్నారు మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు.. వైకాపా నాయకుల ఒత్తిడితో నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారని అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో పదవతరగతి చదువుతున్న మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి తెచ్చారన్నారు. లౌకిక విధానంలో మత సామరస్యం, శాంతియుత సోదర భావంతో కూడుకున్న కుల ాలకు, మతాలకు అతీతంగా శాంతిని కాపాడింది తెలుగుదేశం పార్టీనే అని, 1983కు ముందు మత ఘర్షణలుకు మారుపేరుగా నిలిచిన హైదరాబాద్ పాతబస్తీలో శాంతియుత వాతా వరణం నెలకొల్పి, మతసామరస్యాన్ని కాపాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని షరీఫ్ పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు ఆపరేషన్స్ అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, డిజైనింగ్ విభాగం చీఫ్ ఇంజినీరింగ్‌గా నియమించారు. ప్రస్తుతం ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యు.సుధాకర్‌ను గుంతకల్లులోనే పూర్తిస్థాయిలో అదనపు డిఆర్ఎంగా సర్దుబాటు చేశారు. అలాగే హైదరాబాద్ ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యం.కోటేశ్వరరావును అదే డివిజన్‌లో అదనపు డిఆర్ఎంగాను, అక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యస్.ఆదీల్ ఉర్ రహీమాన్‌ను హైదరాబాద్ పూర్తి స్థాయి అదనపు డిఆర్ఎంగాను,

గుంటూరు డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న ఆర్.శ్రీనివాస్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేకు బదిలీ చేశారు. గుంటూరు డివిజనల్‌లో ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సైమన్‌ను అక్కడే పూర్తి స్థాయిలో అదనపు డిఆర్ఎంగా నియమించారు.

## టిడిపికి గుడ్‌బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీకి బలమైన బీసీ నాయకుడిగా ఉన్న మాజీ ఎంఎల్ఏ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేసారు.మాజీ ఎంఎల్ఏకు రాజకీయాల్లో మంచిపట్టే ఉంది.ఆయన స్వతంత్ర అభ్యర్థిగాను తన సత్తా చాపిన పరిస్థితులున్నాయి.దీర్ఘకాలికంగా ఆయన టీడీపీని నమ్ముకున్నారు.ఆయన నిన్న.మొన్నటి వరకు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న నూజివీడు నియోజకవర్గం ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిదిలో ఉంది.ఈ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏగా పోటీ చేసేందుకు ముద్దరబోయిన పూర్వరంగం సిద్దం చేసుకున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్‌కు చెందిన కృష్ణాజిల్లా పెనమలూరు ఎంఎల్ఏ కొలను పార్దసారధి టీడీపీలో చేరారు.దాంతో ఆయనను ఇక్కడి టీడీపీ ఇన్‌చార్జ్‌గా నియమించింది టీడీపీ అధిష్టానం,అప్పటికే టీడీపీ అదిష్టానంపై గుర్రుగా ఉన్న ముద్దరబోయిన టీడీపీని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు.ఆయన ఇప్పటికే సీఎంవో కార్యాలయానికి వెళ్ళి సీఎం జగన్‌ను కలిసినట్లు ప్రచారం జరుగుతుంది .ఆయన ఒక్కటి ,రెండు రోజుల్లో టీడీపీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. నూజివీడు సిట్టింగ్ ఎంఎల్‌ఏకే వైకాంగ్రెస్ టిక్కెట్టును తిరిగి ఇచ్చే పక్షంలో ముద్దరబోయినను కృష్ణాజిల్లాలో మరో నియోజకవర్గానికి పంపుతామని వైకాంగ్రెస్ అధిష్టానం వాగ్దానం చేసినట్లు సమాచారం, టీడీపీకి రాజీనామా చేసిన విషయాన్ని ముద్రబోయిన మీడియాకు ధృవీకరించారు. రాజీనామా లేఖను ప్రదర్శించారు.

# భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, భద్రత చర్యలు భేష్

### -టిటిడిపై హోం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ప్రశంసలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలు భేష్‌గా ఉన్నాయని భారత హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభినందించింది. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనంతో బాటు అన్నప్రసాదాలు, వసతి కోసం గదుల కేటాయింపు, భద్రత తదితర అంశాలపై టిటిడి అనుసరిస్తున్న విధానం బావుందని ప్రశంసించారు. హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బ్రిజ్‌లాల్, కమిటీ సభ్యులు బిప్లవ్‌కుమార్‌దేవ్, నీరజ్‌శేఖర్, దిలీఫ్‌ఘోష్, దులాల్‌చంద్రగోస్వామి, రాజా అమరేశ్వర్‌నాయక్, డాక్టర్ సత్యపాల్‌సింగ్, డాక్టర్ నిషికాంత్‌దూబే, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, జిల్లా ఎస్పి మల్లికా గార్గ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఓ నందకిశోర్ తదితరులతో కలసి మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో సమీక్షించారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు నిత్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తిరుమలకు వస్తున్న యాత్రికులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణతోబాటు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు, విపత్తుల నిర్వహణ ప్రణాళికలను ప్రశంసించారు. అనంతరం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి టిటిడి ఆవిర్భావం నుండి చేపడుతున్న వివిధ సామాజిక, ధార్మిక, సంక్షేమ కార్యకలాపాలను 40నిమిషాలు ఆడియో విజువల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ హెల్త్ డైరెక్టరేట్(గతంలో ఏపీవీవీపీ) పరిధిలో 185 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్లు నియామకానికి ఈ నెల28, మార్చి 1వ తేదిలో వాకిన్ రిక్రూట్‌మెంట్‌ను నిర్వహించనున్నట్లు వైద్యసర్వీసుల నియామక సంస్థ సభ్య,కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు.ఈ నెల 21,23,26 తేదిల్లో నిర్వహించాల్సి న ఈ వాకిన్ రిక్రూట్మెంట్‌ను అనివార్య కారణాలతో ఈ నెల 28,మార్చి1 నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యూలర్ కాంట్రాక్ట్ కోటేషన్ పద్దతిలో పోస్టుల్ని భర్తీ చేస్తామన్నారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తాడేపల్లిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ భవనంలో నిర్వహిస్తామన్నారు.ఈ నెల 21,23.26 తేదీల్లో నిర్వహించాలనుకున్న వాకిన్ రిక్రూట్ట్మెంట్‌కు బదులు 28, మార్చి1 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. అనివార్య కారణాల వల్ల వాకిన్ రిక్రూట్మెంట్ తేదీల్ని రీషెడ్యూల్ చేయాల్సి వచ్చిందన్నారు.జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ,, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్ ,రేడియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాలకు ఈ నెల 28న,గైనకాలజీ, పిడియాట్రిక్స్, ఎనస్తీసియా, ఇఎన్‌టీ,అప్తాల్మలాజీ, పథాలజీ విభాగాలకు వాకిన్ రిక్రూట్మెంట్ ఉంటుందన్నారు.

# డిఎస్సీలో ఎస్టీటి పోస్టులపై నేడు హైకోర్టులో విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులకు బీఇడీ అభ్యర్దుల అనుమతించడంపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది.ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్దులను అనుమతించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు దాఖలు చేసిన పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్దులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్దులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్దులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్దులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ద ఏముందని ఏజీని న్యాయస్దానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకో మంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్దించారు.దానిపై విచారణకు బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది.

వార్త

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు.తెలుగు ప్రజలప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు, మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించింది. ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వంమూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది.ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శల వెనుక తెలుగుభాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతితెలుగువారు సంతోషించదగ్గ పరిణామం.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తేప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ భాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉండేది.కానీ 2011నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య6.93శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠిభాష దక్కించుకున్నది. 2001లో 6.99శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది.ఇక ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమో ననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవచ్చు.అన్యభాషలను ద్వేషించమనిచెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిదికాదు.మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం.తెలుగురాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగుమాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంచిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లం వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారేతప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగాభావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధి కార సంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండురాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేయని అధికారులపై చర్యలుతీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్రఉంది.క్రీ.పూ.నాటికి తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి.క్రీ.పూ 200సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజుఎరికల్ ముతురాజ్ ధనుంజేయుడు చెక్కించడాన్ని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహనరాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథాసప్తశదిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. ఏకోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకు పైగా చరిత్రఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అప్ఘాన్ లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది.ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించినఅనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్య్రం వచ్చినతర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు.అలాని ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల్లో కూడా ఎంతోఘనంగా జరుపుకుంటున్నాం. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడంలేదు. అటు అభివృద్ధి పైన,ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావంపడుతుందంటే ఆశ్చర్యం కలగక తప్పదు. పోలీసు స్టేషన్‌ల్లో నమోదు అవుతున్నకేసులు, న్యాయస్థానంలో వాదన ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాకఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషువాడడంవల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధి తో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.సదస్సులు,ప్రపంచ మహాసభలు అంటూ పెద్దఎత్తున కార్యక్రమాలుచేయడమేకాదు త్రికరణ శుద్ధిగా తెలుగు అమలుకు పాలకులు కృషి చేయాలి.



మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

జేన్ పోర్టర్



మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

లియో టాల్‌స్టాయ్

# బీటలు వారుతున్న మాతృభాషా సౌధాలు

*ఆంగ్లభాషావ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్న మాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.*



సుంకవల్లి సత్తిరాజు

నాగరికత లేని మానవ ప్రపంచ అస్థిత్వాన్ని, మానవ సంబంధాలకు దూరమైన జీవితాలను, భాషలు లేనిప్రపంచాన్ని ఊహించలేం. వర్ణించలేం. వ్యక్తుల, వ్యవస్థల, దేశాల మధ్య వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడంలో 'భాష' ప్రధాన పాత్ర వహిస్తున్న మాట కాదనలేని సత్యం. గతంలో ప్రస్తుతం జీవిస్తున్న మనం లేము. అయినప్పటికీ గతం మనకు తెలియకుండా పోలేదు. దానికి కారణం గతానికి సంబంధించిన జ్ఞాపకాలను చరిత్ర పుస్తకాల్లో పదిలంగా భద్రపరచుకోవడమే. శతాబ్దాల ప్రపంచ జీవనప్రస్థానంలో చోటు చేసుకున్న అనేక పరిణామాలను,మానవ ప్రపంచం రాతియుగం నుండి ఆధునిక యుగంవరకు సాగించిన సుదీర్ఘ పయనంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి తరతరాలకు అందించడంలో తోడ్పాటునందించిన భాషల విలువను విస్మరించలేం.భాషల వలనే చరిత్రను గ్రంథస్తం చేసి తరతరాల వారసత్వ సంపదను సుస్థిరం చేయగలిగాం. భాషలు లేని కాలంలో అభివృద్ధి జరగలేదు. ఏ భాషలైతే మూగసైగల నుండి ఆధునిక నాగరితక వైపు మనిషిని పయనింప చేసాయో, ఆ భాషలన్నీ క్రమక్రమంగా అంతర్థానమైపోతున్నాయి. చరిత్ర గర్భంలో కలిసిపోతున్నాయి. వేలాది భాషలు అంతరించిపోయి,వేళ్ల సంఖ్యలో లెక్కించే విధంగా పరిమిత సంఖ్యకు కుదించబడుతున్నాయి. భవిషత్తులో కేవలం ఆంగ్ల భాష మాత్రమే ఏకైక ప్రపంచ భాషగా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సంకేతాలు, సాంకేతిక భాషలే ప్రపంచాన్ని శాసించే రోజులు ఏర్పడుతున్నాయి.ఈ నేపథ్యంలోప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి వారి మాతృభాషలను పరిరక్షించుకోవడం,ఆయా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగాభావిస్తున్న మాతృభాషల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల ప్రజల మాతృభాషల్లోనే వారి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలి. 'హస్తినకు రాజైనా అమ్మకు బిడ్డే' అన్నట్టుగా ప్రపంచంలో ఎన్ని భాషలున్నా, ఎవరెన్ని భాషలు నేర్చుకున్నా, ఎంతగా ఆంగ్ల భాషా ప్రావీణ్యమున్నా ప్రతీ ఒక్కరూ వారి మాతృభాషతో ఒక విడదీయరాని అనిర్వచనీయమైన ఆత్మీయబంధాన్ని కలిగి ఉండడం సహజం. మాతృభాషల పట్ల మమకారం ప్రదర్శించడం కూడా సమంజసం, సముచితంగానే భావించాలి. ప్రపంచంలోను, భారతదేశంలోను తమ తమ భాషల మనుగడ కోసం తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి.అయినప్పటికీ కొన్నిభాషల పట్ల వివక్షత కొనసాగడం, బలవంతంగా ప్రజలపై రుద్దే కార్యక్రమాలు కొనసాగడం భావ్యం కాదు.ప్రపంచంలో సుమారు 7వేల భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. స్పెయిన్‌లో ఏడు అధికార భాషలున్నాయి. పాపువా న్యూగినియాలో 800 భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. ఆంగ్లా భాష మాట్లాడే వారి సంఖ్య సుమారు 1452 మిలియన్లు, చైనీస్(మాండరిన్)లో 1118 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడతారు.పాపువా న్యూగినియా అత్యధికభాషలు గలదేశంగా పిలవబడుతున్నది. ఇంగ్లీష్, చైనీస్ మాండరిన్, హిందీ, స్పానిష్ ఫ్రెంచ్ వంటి భాషలను ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిదికోట్లకు పైగా ప్రజలు మాట్లాడు భాషగాప్రపంచంలో 16వ స్థానంలో ఉన్నట్టుగా తాజానివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో అధికార భాషగా ఉన్న హిందీని సుమారు 60కోట్ల మంది ప్రజలు మాట్లాడతారు. హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలోఉంది.ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో మరాఠా 15వ స్థానంలోను, తమిళం 18వ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోను ఉంది. ప్రపంచలో వేలాది భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మందికేవలం 23 భాషలను మాత్రమే మాట్లాడతారు. కేవలం 40 భాషలను మాత్రమే ఎక్కువ మంది ప్రజలు మాట్లతారు. 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలున్న




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

భారతదేశంలో అత్యధికులు హిందీ మాట్లాడతారు.బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడ భాషలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 780భాషలు ఉన్నాయని, పాపునా న్యూగినియా తర్వాత భారతదేశంలోనే అత్యధిక భాషలున్నాయని తెలుస్తున్నది. భారతదేశం 22 అధికార భాషలున్నాయి. భారతదేశంలో 41శాతం పైగా హిందీ మాట్లాడే ప్రజలున్నారు. భారతదేశంలో సుమారు 121 భాషలు,19 వేలకు పైగా మాండలికాలు ఉన్నట్టు అంచనా. అందుకే భారత దేశాన్ని బహుభాషా సంపద దేశంగా పిలుస్తారు.భావ వ్యక్తీకరణకు సులువైన మార్గం'భాష'.వివిధదేశాల్లోని విభిన్నమైన సంస్కృతులను, జీవన విధానాలను,ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియచెప్పడానికి 'భాష' ఒక వారధి లాంటిది. భాషల వలన గ్రంథసౌలభ్యం ఏర్పడింది. వివిధ దేశాలకు సంబంధించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక అంశాలను గ్రంథస్తం చేయడంలో భాష అంత్యంత కీలకపాత్ర వహిస్తున్నది. ఒక్కోదేశంలో ఒక్కోభాష వ్యాప్తిలో ఉండడం, భారత దేశం వంటి కొన్ని దేశాల్లోనూ బహుభాషలు వాడుకలో ఉండడం విదితమే. అందరూ అన్ని భాషలు నేర్చుకోవడం, సాధ్యం కాదు. అన్ని భాషలను అవగతం చేసుకోవడం కష్ట సాధ్యం. అందుకే ప్రపంచ ప్రజలందరికీ అనుసంధాన కర్తగా ఏదోఒక భాష ఉండాలని ఆలోచన ఏర్పడిన కారణంగా, అప్పటికి చాలా మంది ఆంగ్ల భాషను అభ్యసిస్తూ, ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ భాషగా ఆంగ్ల భాషను ప్రకటించడం జరిగింది.ఆంగ్ల భాషాధిక్యతను వ్యాప్తిచేయడంలో ఆంగ్లేయుల స్వార్థచింతన, కుటిల ప్రయత్నాలు కారణమున్న వాదన తోసి పుచ్చలేం. మెకాలే విద్యా విధానం భారతదేశంలో ఆంగ్ల భాషా విస్తరణకు తోడ్పడింది.ఆంగ్లభాషా వ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నమాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి.పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక,సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.తమఅస్థిత్వాన్ని, భాషను పరిరక్షించుకోవడానికి జరిగిన ప్రయత్నమే'బంగ్లాదేశ్ భాషోద్యమం' తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణిపౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లా ప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపం దాల్చింది. తత్ఫలితంగానే బంగ్లాదేశ్ పాక్ నుండి విడిపోవడానికి కారణమైనది. 1952 వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషా పోరాటం రక్తపాతానికి దారి తీసింది. పాక్ పాలకుల భాషా వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన భాషోద్యమం ప్రపంచం వ్యాప్తంగా మాతృభాషలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను చాటిచెప్పింది. ఆలస్యంగానైనా ఐక్యరాజ్య సమితి మాతృభాషల అస్థిత్వాన్ని గుర్తించింది. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింప చేయాలి. అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్ఠాపన కోసం యునెస్కో ప్రతీ ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది.తెలుగునాట జీవిస్తున్న మనం తెలుగు భాషా పునాదులు కదిలిపోకుండా చూడాలి.మాతృభాష మనసులోనుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పనికొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ,మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాష మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాషకు తెగులు పుట్టించడం భావ దారిద్ర్యం నుండి మొలకెత్తిన ఆలోచన తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం దీవికి దర్పణం. కావ్య,చిత్ర,శిల్ప కళా సౌందర్యంలో తెలుగు భాష వికసిస్తుంది. సాహితీ వనంలో తెలుగు భాషా పరిమళం గుబాళిస్తుంది. తెలుగు మాటలు ముత్యాల సరాలు,తెలుగుఅక్షరాలు,తెలుగు నాలుకలకు పవిత్రమైన బీజాక్షరాలు,మాటలు కావవి కోటి వీణల సుస్వరాల సమామారాలు. తెలుగు భాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి.ఇదే సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశవ్యాప్తంగాను అనేక మంది ప్రజలు మాట్లాడుతున్న భాషలను కాపాడుకోవాలి. మాతృభాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయంగా విశేష కృషి జరగాలి. •

# పథకాలు కాదు,పన్నుల భారం తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన రాజకీయ పార్టీలు రాబోవు ఎన్నికల కోసం ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. కాని, విద్యావంతులు, ఆలోచనాపరులైన ప్రజలు మొదట ప్రభుత్వ నేతల పనితీరు, ప్రభుత్వ లోటుపాట్లను దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారు గాని, అవినీతి, అక్రమాలను సహించరు. ఈ సైలెంట్ ఓటర్ల ఓట్లు ప్రభావం కూడా ఎక్కువే. ఉదా తాజాగా తెలంగాణా, కర్ణాటక ఎన్నికలు. అవసరమైన వరకే సంక్షేమ పథకాలు, నిరాడంబర పాలన, కేంద్ర రాజకీయాలతో సంబంధం లేకుండా 20 సంవత్సరాలపైగా పరిపాలన సాగిస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వంటి వారి విజయాలు కూడా తెలిసిందే. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాకర్షక పథకాలతో అడ్డగోలు పన్నుపోట్లు, అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. అసలు ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం (ఛార్జీలభారం తగ్గిస్తే అందరికీ ప్రయోజనమే గాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్, పొల్యూషన్, చమురు దిగుమతి వంటి సమస్యలు కూడా తగ్గుతాయి) వంటి పథకాలను ఏ ప్రజలు డిమాండ్ చేశారు? ఎన్నిక పథకాలు ప్రవేశపెట్టినా, ఆ భారం మళ్లీ పన్నుల రూపంలో




ప్రజలపై పడేదేగానీ ఈ నాయకుల సొంత సొమ్ముకాదు. వీటి వలన కొందరు అనుచిత లబ్ధిపొందుతుంటే, పన్నులభారం, జీవన వ్యయం మాత్రం అందరికి పెరుగుతూ ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల స్థితి దిగజారుతుంది. పరిపాలన గాడి తప్పుతూ సమాజం నేరమయమైపోతుంది. కనుక ప్రజలు పట్టించుకోని, మేనిఫెస్టోల్లో ఎన్ని పథకాలను ప్రకటించినా, అవసరమైన సంక్షేమ పథకాలను మాత్రం ఎటు వంటి ఆసరా లేని పేదలకి మాత్రమే అందించడం, పన్నుల భారం తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, సుపరిపాలన వంటి వాటికే మొదటి ప్రాధాన్యతనిస్తే వారుహర్షిస్తారు. ఇక సమాజంలో నేరాలు, వాహన ప్రమాదాలు, ముఖ్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాల పెరుగుదలకు కారణమవుతున్నసారా నియంత్రణకి కేరళ, బీహార్ రాష్ట్రాల్లో వలె మద్యపాన నిషేధం కూడా కచ్చితంగా అమలుచేస్తామని హామీఇస్తే అత్యధిక ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు సమర్థిస్తారు. మన నాయకులు తరతరాలకు సరిపోయే కోట్లరూపాయలు కూడబెట్టినా జల్సాగా తిరగనిస్తే పాడవుతారని తమ పిల్లలను, క్రమశిక్షణకోసం విదేశాల్లో సైతం చదివిస్తారు కదా! అలానే ఇకనైనా పిల్లల వంటి అమాయక ప్రజలనికూడా బాధ్యతగల పౌరులుగా, చైతన్యవంతులుగా మార్చడానికి మన నేతలు కృషి చేయాలి. •



# ప్రజావాక్కు

### త్వరగా ఏర్పాటు చేయాలి

**శాసనసభ** ఎన్నికలకుముందు తెలంగాణరాష్ట్రంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి ఇప్పటికీ నాలుగు నెలలు దాటినా ఇంత వరకు క్షేత్రస్థాయిలో పనులు మొదలు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయితే పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. అలాగే మంచి మద్దతు ధర రైతులకి లభించడంతోపాటు పసుపు ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ ఉత్పత్తులపై పరిజ్ఞానం పెంచడంతోపాటుకొత్తపరిశోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యేక పసుపు బోర్డు ఉండాలని కొన్ని సంవత్సరాల నుంచి కర్షకులు ధర్నాలు చేస్తూ వచ్చారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### పంచ సూత్రాల ఫార్ములా

**భారత్‌కు** ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా చాలా పేరు ప్రఖ్యాతి సంపాదించింది. అది క్వాడ్ రూపంలో కావొచ్చు. ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమి ద్వారా కానీ అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా కావొచ్చు. ఒక రకంగా వీటి కర్మ క్రియగా భారత్‌నిలుస్తుంది.అంతేకాదు పారిస్‌లో వాతావరణ ఒప్పందానికి కట్టుబడి వాతావరణ పరిరక్షణ కోసం పంచసూత్రాల ఫార్ములా చేపట్టింది. ఆ మాటకు కట్టుబడి ఒక కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అంది వ్వాలి అని లక్ష్యంగా పెట్టుకుంది.

-భారత అవినాష్, జనగామ

### బతుకమ్మ పేరు పెట్టాలి

**రాష్ట్రంలో** కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుంది.ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం. 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనం లోనిబాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.గతప్రభుత్వం ఈ కాలేజీనితొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది. ఈ భవనానికి బతుకమ్మ పేరు పెట్టాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### సిరిధాన్యాలకు మద్దతేది?

**దేశంలో** జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25శాతం భారతీయులు మధుమేహం,బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు.పాతికశాతం భారతీయులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలను తగినంత పెంచడం.గత సంవత్సరం చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ పూజలలో వీటి వినియోగంపై ఆశించిన గుణాత్మక మార్పు రాలేదు. ప్రభుత్వంవైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో అభిలషణీయమార్పులు తీసుకురావడానికి తగినప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### పథకం అమలులో విఫలం

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ వైఎస్సార్ జలకళ. ఈ పథకం అమల్లో ఈ ప్రభుత్వంఎంతో దారుణంగా విఫలమైంది. రాష్ట్ర రైతాంగం ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతోటి వైఎస్సార్ జలకళలో బోర్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 233149 మంది పైచిలుక రైతులు ప్రాథమికంగా అభ్యర్థన పెట్టుకోగా వాటిని గ్రామ విఆర్‌ఓ స్థాయిలోనే సుమారు నలభైవేల అభ్యర్థులను తిరస్కరించారు.అనగా సుమారు 20శాతానికి ప్రాథమిక స్థాయిలోనే కుదించారు. రాష్ట్రప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో రైతుల పొలాల్లో బోర్ల కోసం ఈ పథకానికి గరిష్టంగా ఖర్చుపెట్టింది సుమారు 66 కోట్ల రూపాయలు మాత్రమే.

–డి. మహేశ్వర్ రెడ్డి, తూర్పు ఎర్రబల్లి

### ప్రాణాలు కాపాడుకోవాలి


**భారత్‌లో** హృదయ సంబంధిత, శ్వాసకోశ వ్యాధుల తరువాత అత్యధికులు కేన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి లక్షణాలు బయటపడగానే నిర్లక్ష్యం చేయక పరీక్షలు చేయించుకోవడంద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు. వాధ్యుల విషయంలోనిర్లక్ష్యం తగదు. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది.

-మా.శ్రీ రాజు, పాల్వంచ

# ఆచరణ దిశగా బాల్య వివాహాల నిర్మూలన!

భువన్ రిభు

బాల్య వివాహం అనేది బాల్యఅత్యాచారం.ఈ నేరాన్ని కేవలం సామాజిక అన్యాయంగా కప్పిపుచ్చడానికి ఎటువంటి సభ్యోక్తి లేదు. బాల్యవివాహాల సమస్యపై దేశం మొత్తం పేలవంగా వ్యవహరిస్తుండగా, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్యవధువుల్లో ఒకరు భారతదేశంలో నివసిస్తున్నారు.బాల్య వివాహాలలో భారతీయ రాష్ట్రాలమధ్య కూడా భారీ అసమానతలున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం బాల్య వివాహాల జాతీయ సగటు 23.3 శాతం కాగా, కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాలు అతిఎక్కువ 29.3శాతంగా ఉన్నాయి. సామాజింగా ఆమోదయోగ్యమైన ఆచారాలు, పరిమిత విద్యావకాశాలు, వరకట్నం, యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఇంటి నుండి పారిపోతారనే తల్లిదండ్రుల భయాలు, యుక్త వయసులో ఉన్న బాలికల అభద్రతా భావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి సవాళ్లు బాల్య వివాహాలను అనుమతించడమే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి.అయితే బాల్య వివాహాల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు చాలాఅభినందనీయం.ఈ యేడాది అక్టోబరు 16న ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏకీకృతమై, విభిన్న విధానాలతో వ్యూహాన్ని రూపొందించాయి. తద్వారా పిల్లలను చదివించాలని విద్యాశాఖ చూస్తుంటే ప్రతి గ్రామ పంచాయతీలో తల్లిదండ్రులు ప్రతిజ్ఞలతో అవగాహన కల్పించే బాధ్యతని పంచాయతీరాజ్ శాఖ నిర్వర్తించింది. ఒక మార్గదర్శక చర్యలో పోలీసు, డిపార్ట్‌మెంట్ కూడా ఈ ప్రచారంలో భాగమై, ప్రతిజ్ఞ చేసి, ప్రపంచానికి దిశా నిర్దేశకంగా ఒక మార్గదర్శిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ కూడా ప్రతిజ్ఞలు లాంటిచర్యలు తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకోవడంలో ప్రభుత్వ సంస్థ, పర్యవేక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకున్న సమిష్టి చర్యను మరింత ఉధృతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో,పిల్లల భాగస్వామ్యం, అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజంలో న్యాయపరమైన ప్రతిఘటన, బాధ్యతాయుతమైన ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పర్యవేక్షక ఏజెన్సీల పనితీరు, ఈ సూచికలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నమూనాలో మంచి నిర్మాణ పటిష్టతను సూచిస్తాయి.ఈ అంశాలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్కలంగా రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం అనేది ఈ దిశలో ముందడుగుగా చెప్పొచ్చు. ఈ సమ్మిళిత విధానం వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్, టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ అనే పుస్తకంలో



సూచించిన పికెట్ వ్యూహానికి చాలా పోలికలున్నాయి.బాల్య వివాహాలను నిరోధించే ప్రక్రియను అనేక రెట్లు వేగవంతం చేసే పికెట్ వ్యూహం అవసరం. బాల్యవివాహాలను అరికట్టడంలో విద్యను కీలకసాధనంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం,షాదీ తోఫా పథకం ద్వారా 141.60కోట్ల రూపాయల గణనీయమైన కేటాయింపుతో, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇతర బలహీనవర్గాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. విశేషమేమిటంటే ఈపథకాలకు అర్హత సాధించేందుకు బాలికలు కనీసం 10వ తరగతి పూర్తిచేసి ఉండాలనే నిబంధన కేంద్రీకృతవిధానాన్ని నిర్ధారిస్తుంది. మరో ఎత్తుగడగా, బాల్యవివాహాలకు పాల్పడుతున్న కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. అలాంటి వివాహాలు జరిపించిన వారు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలనుండి ప్రయోజనం పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు, తద్వారా బాల్యవివాహాల నేరానికి వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కఠినమైన చట్టాన్ని అమలు చేయకపోవడం అనేది బాల్య వివాహాల నిలకడకు మూల కారణాలలో ఒకటి.బాల్యవివాహ నిర్మూలనలో తిప్పికొట్టడానికి కఠినమైన చట్టాన్ని అమలు చేయడం, నేరస్తులపై విచారణ చేయడం, కీలకమైన నిరోధక యంత్రాలు. లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో) 2012, మహిళల బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ఉద్దేశించిన మోడల్ స్టేషన్‌లు దిశా పోలీసు స్టేషన్‌లు ఈ దిశలో చాలా ముఖ్యమైన అడుగు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గత రెండునెలల్లో దిశ పోలీసులు34 బాల్య వివాహాలను అడ్డుకున్నారు.ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నఏమిటంటే, బాల్యవివాహం నేరం అని దానిలో ఎవరైనా పాల్గొంటే విచారణ చేయవలసిఉంటుంది.రాష్ట్రవ్యాప్త డ్రైవ్‌లుండాలి అనే స్పష్టమైన సందేశం ఇవ్వడం లేకుంటే అవగాహన ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. రెండవది, ప్రవర్తన మార్పును నిర్ధారించడానికి ఈ కారణంలో అన్నిమతాలకు చెందిన మతపెద్దలను, అన్ని మతాల వారిని చేర్చుకోవడం తక్షణ అవసరం. ఈ రెండు అంశాలు, రాష్ట్రంలో ఇప్పటికే జరుగుతున్న పనితో కలిపి, రాష్ట్రంలో బాల్య వివాహాలను తొలగించడానికి మరింత పదును పెట్టే బడ్జెట్‌కార్యాచరణ ప్రణాళిక అవసరం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురగోతిని సాధించింది. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు. పోరాటం ప్రశంసల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుంది.ఇది అన్నిస్థాయిలు,వర్గాలలో చురుకైన భాగస్వామ్యం, సమిష్టి నిర్ణయం తీసుకోవడానికి పిలుపునిస్తుంది. ఈ చర్య ప్రతిధ్వనించేలా మనమంతా ముక్తకంఠంతో పిలుపునిద్దాం. కఠినమైన చట్టాలు, వాటి సుస్థిరమైన అమలు కోసం న్యాయపూరిత చర్యతో మనం ఏకం చేద్దాం. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా కాకుండా నేరంగా గుర్తించాలని ప్రకటించుదాం. విద్య, ఆర్థిక సహాయం ద్వారా యువతులకు సాధికారత కల్పించే సహాయ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరుదాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ పోరాటం మాత్రమే కాదు. ఇది యావత్ భారతావని కలిసి పోరాడేందుకు పిలుపు. అచెంచలమైన సంకల్పంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడండి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే!



## • సుప్రీం కోర్టు సంచలన తీర్పు • మేయర్ ఎన్నికలో అక్రమాలపై సుదీర్ఘ విచారణ • రిటర్నింగ్ అధికారిపై ఆగ్రహం • బిజెపికి షాక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నిక చెల్లదని తీర్పులో పేర్కొంది. రిటర్నింగ్ అధికారి ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని తెలుస్తోందని తీవ్రంగా పేర్కొంది. రిటర్నింగ్ అధికారి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడంపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉండగా తాజాగా తీర్పులో అసలైన విజేతను ప్రకటించి సస్పెన్స్‌కు తెరవేసింది. ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ మేయర్‌గా ఎన్నికైనట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ సందర్భంగా సంచలనాత్మక తీర్పునిస్తూ ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించింది. సదరు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని పేర్కొంది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహారం సరిగా లేదని తప్పుపట్టింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగిన సంఖ్యా బలం అయిన 16 లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్యంగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మెజార్టీకి అవసరమైన కౌన్సిలర్ల బలం 20 ఉన్నప్పటికీ ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఎన్నికల అధికారి బ్యాలెట్ పేపర్లపై పెన్నుతో రాసి వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపణలుచేశాయి. ఈ నేపథ్యంలో ఆప్ సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తాజా తీర్పును వెల్లడించింది. విచారణ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తులను పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. ఈ బ్యాలెట్ పత్రాలను చూపి మసీహ్‌ను పలు ప్రశ్నలు వేసింది. ఎక్కడ పాడయిపోయాయో చెప్పాలనికోరింది. ఈ సందర్భంగా సిజెఐ మాట్లాడుతూ అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఆ అధికారి గీత గీశారు. అంటూ ఆయా పేపర్లను కోర్టులోని రెండు పక్షాలకు చెందిన న్యాయవాదులకు చూపారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వీడియో ఫుటేజీని వీక్షించారు.

మసీమ్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిజెఐ లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేసి మరీ చూశారు. ఈసందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం అవసరం లేదు. అంతా వేస్తే సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం అంటూ చమత్కరించారు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ చెలరేగిన చండీగఢ్ మేయర్ ఉదంతం ముగిసింది. రిటర్నింగ్ అధికారి చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై ఎక్స్ మార్కు పెట్టిన ఓట్లను చెల్లనివిగా పరిగణించడాన్ని తప్పుపట్టింది. ఆ ఓట్లను కూడా కలిపి లెక్కించి విజేతను ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసింది.



# మరాఠా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం!

**ముంబై, ఫిబ్రవరి 20:** మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమెదం తెలిపింది. మరాఠా సామాజిక వర్గానికి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీలో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించే బిల్లు-2024 అమలులోకి వస్తే.. దశాబ్దం తర్వాత సమీక్షించబడుతుంది.దీనికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే ప్రభుత్వానికిఅందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక,ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామజిక వర్గానికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే. ప్రభుత్వానికి అందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి సమచారాన్ని ఆ నివేదికలో పొందుపరిచింది.

మహారాష్ట్రం మొత్తం జనా భాలో సుమారు 28 శాతం మరాఠాలు ఉన్నా రని సీంఎ ఎక్‌నాథ్ షిండే పేర్కొన్నారు. 'సుమారు 2.5 కోట్ల మంది మరాఠాలపై సర్వే జరిపించాం. మరాఠా రిజర్వేషన్ బిల్లు కోసమే నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశాం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును చట్టప్రకారం మరాఠా రిజర్వేషన్ కల్పిస్తాం' అని సీఎం ఎకనాథ్ షిండే స్పష్టం చేశారు.



# బెంగాల్ ప్రభుత్వానికి చుక్కెదురు..

## 'సందేశ్‌ఖాలీ'లో సువేందు పర్యటనకు కోర్టు ఓకే

**కోల్‌కతా, ఫిబ్రవరి 20:** 'సందేశ్‌ఖాలీ' వ్యవహారం పశ్చిమ బెంగాల్‌ను రాజకీయంగా కుదిపేస్తోంది. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు విపక్ష బిజెపి నేత సువేందు అధికారికి మంగళవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బిజెపి ఆరోపించిన సంగతి విదితమే. దాంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ పర్యటించేందుకు వెళ్తున్న రాజకీయ నేతలను పోలీసులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అక్కడకు వెళ్లేందుకు సువేందు అధికారి కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. కానీ మంగళవారం ఉదయం ఆయనతో పాటు, సిపిఎం నాయకురాలు బృందాకారత్‌కు ధమఖాలీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాంతో మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంట పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు లేకుండా ఘటనా ప్రాంతానికి వెళ్లొచ్చంటూ తాజాగా పర్మిషన్ లభించింది. సువేందుతో పాటు బిజెపి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులుగా సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులఅంశం పశ్చిమబెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు ఇక్కడి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఫిర్యాదులు చేయగా పోలీసు యంత్రాంగం కూడా టిఎంసి నేతకే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోయారు. ఇడి అధికారులపై దాడి కేసులో నిందితుడైన షేక్ షాజహాన్ ఇప్పటికే పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం సందేశ్‌ఖాలీ కేసును కోల్‌కతా హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారిస్తోంది.

## నకిలీ పత్రాలు సృష్టించిన నలుగురు

# బంగ్లాదేశీయుల అరెస్టు

## జైలుకు పంపించిన పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన వారినివిచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి..

## జయలలిత ఆభరణాలు తీసుకెళ్లండి: బెంగళూరు కోర్టు



**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల్లో భాగమైన బంగారు, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని సివిల్ అండ్ సెషన్స్ కోర్టు తేదీలను నిర్ణయించింది. మార్చి 6,7 తేదీల్లో వచ్చి బంగారు, వజ్రాభరణాలను తీసుకెళ్లాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని తీసుకెళ్లడానికి 6 ట్రంకు పెట్టెలతో రావాలని సూచించింది. ఆ రెండు రోజుల్లో ఇతర కేసులను వాదించకూడదని కోర్టు నిర్ణయించింది. బంగారు ఆభరణాలను తీసుకెళ్లడానికి తాము ఒక అధికారిని నియమించామని, తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిసి ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆరు పెద్ద ట్రంకు పెట్టెలతో పాటు అవసరమైన సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, విడియోగ్రాఫర్స్‌తోరావాలని చెప్పారు. ఆ రోజుల్లో భద్రతకు స్థానిక పోలీసులను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయలలిత నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. వీటిలో 468 రకాల బంగారు, వజ్రాభరణాలు, 700 కిలోల వెండి వస్తువులు, 740 ఖరీదైన చెప్పులు, 11,344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టివి సెట్లు, 4 సిడి ప్లేయర్లు, ఒక విడియో కెమెరా, 24 టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్లు, 1,040 విడియోక్యాసెట్లు, 3 ఐరన్ లాకర్లు, రూ.1,93,202 నగదు ఉన్నాయి. జయలలితకు అక్రమాస్తుల కేసులో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్‌బిఐ లేదా ఎస్‌బిఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలిపింది. అయితే ఇంతలోనే జయ మరణించారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. మరోవైపు ఈ కేసు విచారణ కోసం కర్ణాటక ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించిన రూ.5 కోట్ల డిడిని కర్ణాటక ప్రభుత్వానికి తమిళనాడు ప్రభుత్వం ఇంతకు ముందే అందించదని అయితే ఆ మొత్తం ఇంకా కర్ణాటక ఖాజానాలో జమ కాలేదని చెప్పారు.

# అంతఃపుర కుట్ర..అధ్యక్షుడి హత్యలో భార్య హస్తం!



**హైతీ, ఫిబ్రవరి 20:** కరేబియన్ దేశం హైతీ మాజీ అధ్యక్షుడు జొవెనల్ మోయిస్ హత్య కేసులో ఆయన సతీమణిపైనే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఆమెతో పాటు మాజీ ప్రధాని, హైతీ నేషనల్ పోలీస్ మాజీ చీఫ్‌పై అభియోగాలు మోపుతూ విచారణాధికారి నివేదిక విడుదల చేశారు. 2021లో మోయిస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన వ్యక్తిగత నివాసంలోనే హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. జొవెనల్ సతీమణి మార్టిన్ మోయిస్, మాజీ ప్రధాని క్లాడె జోసెఫ్ ఈ హత్యకు సహకరించారని పేర్కొన్న అధికారులు, అప్పటి పోలీస్ చీఫ్ లియోన్ చార్లెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. హత్య, హత్యాయత్నం, అంతర్గత భద్రతకు వ్యతిరేకంగా కుట్ర వంటి అభియోగాలు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్నతస్థాయి వ్యక్తుల్ని నిందితులుగా చేర్చుతూ విడుదలైన ఈ నివేదికతో దేశం మరింత అస్థిరతలోకి జారిపోనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, న్యాయమూర్తి హోదాలో ఉన్న అధికారి ఈ కేసును విచారిస్తున్నారు. ఈ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోన్న ఐదో వ్యక్తి ఆయన. హత్యకు గురవుతామనే భయం, ఇతర కారణాలు చెప్పి, మిగతా నలుగురు అధికారులు విచారణ మధ్యలోనే వైదొలగడం విశేషం. 2021లో హైతీ అధ్యక్షుడిగా ఉన్న జొవెనెల్ మోయిస్ (53) హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కాల్చి చంపారు. అధ్యక్షుడి ప్రైవేట్ నివాసంలోనే ఈ ఘటన చోటు చేసుకోగా, ఆయన సతీమణి మార్టిన్ మోయిస్ తీవ్రంగా గాయపడ్డారు. 'సాయుధ కమాండో గ్రూపు' సభ్యులే అందుకు కారణమని అప్పటి ప్రధాని జోసెఫ్ ఆరోపించారు. కరేబియన్ దేశాల్లో ఒకటైన హైతీ దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తోంది. అక్కడ రాజకీయ అస్థిరత, సాయుధ ముఠాల దాడులు సర్వసాధారణం.

# ఉక్రెయిన్‌కు పారిపోయిన రష్యా పైలట్ హత్య!



**మాస్కో, ఫిబ్రవరి 20:** రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓ పైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 13న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశాడు. పోలీసులు గాలింపు చేపట్టగా, దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయుఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక, గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి.

2018లో రష్యా గూఢచారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యుకెలో ఉండగా, ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకోపై కూడా పొలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.

# రాహుల్ గాంధీకి అసోం సిఐడి సమన్లు!

**గువహటి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అసోం సిఐడి త్వరలో సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' గత నెల గువహటిలోకి ప్రవేశించిన వేళ పార్టీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. దీనిపై రాహుల్‌ను సిఐడి విచారించనుంది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో రాహుల్‌తో పాటు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, జితేంద్ర సింగ్, జైరాం రమేశ్, శ్రీనివాస్ బివి, కన్హయ్య కుమార్, గౌరవ్ గొగొయ్, భూపేన్ కుమార్ బోరా, దేబబ్రత సైకియా పేర్లు కూడా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి పలువురు నేతలకు ఇప్పటికే సమన్లు జారీఅయ్యాయి. ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దార్‌తో పాటు మరో పార్టీ నేతకు అస్సాం పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 23న ఉదయం 11.30 గంటలకు గువహటి నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామన్ కుమార్ శర్మను అధికారులు ప్రశ్నించనున్నారు. కాగా జనవరి 23న రాహుల్ యాత్ర తొలుత గువహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో దీనికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి, బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. కార్యకర్తలను రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. ఈ కేసును ఇటీవల సిఐడికి బదిలీ చేశారు.

# 'నారీశక్తి' ఇంతేనా?

## కేంద్రానికి 'సుప్రీం' చురకలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మహిళా సాధికారికత గురించి మాట్లాడే మీరు ఇక్కడ చూపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. ఇండియన్ కోస్టుగార్డ్‌లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ అధికారిణులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి లభించకపోవడంతో ప్రియాంక త్యాగి అనే అధికారిణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. మాట్లాడితే నారీశక్తి, నారీశక్తి అంటారు. దానిని ఇక్కడ చూపించండి. ఆర్మీ, నేవీలో సాధ్యమైనప్పుడు కోస్టుగార్డ్‌లో ఎందుకు వివక్ష మీరు ఎందుకు పితృస్వామ్య విధానం కలిగి ఉన్నారు? కోస్టుగార్డ్ పట్ల ఎందుకు ఉదాసీన వైఖరి. ఈ విషయంలో మీరు అగాధంలో ఉన్నారు. మహిళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే అని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్రివిధ దళాల్లో మహిళలకు శాశ్వత కమిషన్ల ఏర్పాటుపై ఈ న్యాయస్థానం తీర్పులిచ్చినా ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉన్నారా? అని ప్రశ్నించింది. అధికారిణులకు 10 శాతం శాశ్వత కమిషన్ మంజూరు చేయవచ్చని కేంద్ర తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జీత్ బెనర్జీ చెప్పారు. దీంతో 10 శాతమే ఎందుకు మహిళలంటే ఏమైనా తక్కువా? అని ధర్మాసనం ప్రశ్నించింది. నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఉన్నప్పుడు కోస్టుగార్డ్ అలా ఎందుకు చేయడం లేదని నిలదీసింది. మహిళలకు శాశ్వత కమిషన్‌పై పితృస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నారని మండిపడింది. అలాగే, స్త్రీ పురుష సమానత్వం ఉన్న విధానాన్ని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మహిళలు సరిహద్దులను కాపాడుకోగలిగితే తీర ప్రాంతాలనుకూడా రక్షించుకోగలరని పేర్కొంది. ఆర్మీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను మంజూరు చేయాలని 2020లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. శారీరక పరిమితులు, సామాజిక నిబంధనలు అనే ప్రభుత్వ వాదనను ఇది తిరస్కరించింది. ఇది సమానత్వ భావనకు విరుద్ధమని, లింగ సమానత్వాన్ని దెబ్బతీసిందని పేర్కొంది.


# అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్‌కు బెయిల్



**లక్నో, ఫిబ్రవరి 20:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయయాత్రలో భాగంగా యుపిలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్, కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే బిజెపి ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది' అని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యుపికి చెందిన బిజెపి నేత విజయ్ మిశ్రా అదే యేడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీచేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా, కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# హరియానా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

## ఫిబ్రవరి 22న చర్చ



**చండీగఢ్,ఫిబ్రవరి 20:** హరియా అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియన్‌చంద్ గుప్తా అంగీకరించారు.హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవ ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం బిజెపి,జనతా పార్టీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం మనోహర్ ఖట్టర్ గతంలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సేషన్‌లో తన ప్రభుత్వం పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టాలని సవాల్ విసిరాడు. 90మంది సభ్యుల సభలో బిజెపి 41మంది ఎమ్మెల్యేలు ఉండగా, జననాయక్ జనతాపార్టీకి 10 మంది ఉన్నారు. ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్‌కి ఒకరు ఉన్నారు.

# అఖిలేష్ పార్టీని వీడిన ప్రసాద్ మౌర్య

**లక్నో,ఫిబ్రవరి20:** లోక్‌సభ ఎన్నికలకు ముందు స్వామి ప్రసాద్ మౌర్యయ సమాజ్‌వాదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామ చేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్ లెజిస్టేటివ్ కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. ఆయన పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కురాసిన లేఖలో 'మీతో కలసి పనిచేసే అవకాశం వచ్చింది. కానీ నేను జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసి అనంతరం నాతోచర్చలుజరపడానికి పార్టీ ప్రయత్నించలేదు.

పెద్దలు నాపై వివక్ష చూపిస్తున్నారు. అందుకే నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నాను' అంటూ రాసిన లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# జిల్లా కలెక్టరుగా సుమిత్ కుమార్ గాంధీ బాధ్యతలు స్వీకరణ



భీమవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేటు ఛాంబరు నందు సుమిత్ కుమార్ గాంధీ జిల్లా కలెక్టరు గా ఉద్యగ బాధ్యతలను చేపట్టారు. జిల్లాల విభజన అనంతరం భీమవరం కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లాను ఏర్పాటు చేయడంతో జిల్లాకు మొట్టమొదటి కలెక్టరు గా పి.ప్రశాంతి ప్రజలకు సేవ అందించగా, రెండవ కలెక్టరు గా సుమిత్ కుమార్ గాంధీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టరుకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## రైతులు ఆర్ఎన్ఆర్ 15048 రకం వరి వంగడం వెయ్యాలి



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 20: రైతులు ఆర్ ఎన్ ఆర్ 15048 అనే వరి రకాన్ని పండించాలని ఉండి కె వి కె వ్యవసాయ శాస్త్రవేత్త మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం గణపవరం మండలం అప్పన్నపేట గ్రామంలో డాక్టర్ వైయస్సార్ క్లస్టర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉండి కెవికె సైంటిస్ట్ మల్లికార్జున రావు, తాడేపల్లిగూడెం ఏ డి ఏ పి మురళీకృష్ణ , మండల వ్యవసాయ అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆర్ ఎన్ ఆర్ 15048 అనే వరి రకం గురించి పొలంబడి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ రకం 125 రోజుల కాల పరిమితిని కలిగి ఉంటుందని అలాగే ఈ రకం ఎకరానికి 35 నుంచి 38 బస్తాల నికర దిగుబడిని ఇవ్వడానికి అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే ఆర్ ఎన్ ఆర్ 15048 ధాన్యం , సాధారణ ధాన్యం యొక్క మద్దతు ధరతో పోలిస్తే సుమారు కింటల్ కు 1200 రూపాయలు అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ రకానికి మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ఈ రకం యొక్క ధాన్యం తినడం వల్ల మానవ శరీరంలో షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ చేస్తుందని తెలిపారు. అలాగే పొలంబడి లో భాగంగా ఈ ఆర్ ఎన్ ఆర్ 15048 రకం వేసిన పొలంలో దిగి క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. దీనిలో భాగంగా కాండంతోలుచు పురుగు,ఆకు ముడత గమనించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు,నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రైతాంగ సమస్యల పరిష్కారానికి అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల రైతాంగం ఢిల్లీ పొలిమేర్లలో చేస్తున్న నిరసన ఉద్యమం ప్రశాంతంగా జరగాలని ఆకాంక్షించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్స్‌లను అమలు చేయాలన్నారు. అన్ని పంటలతో పాటు ఆయిల్ పామ్‌కి ఎంఎస్‌పీ వీలు కాకపోతే మినిమమ్ గ్యారంటీ ప్రైస్ అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిమితమైన దిగుమతులు ఏర్పాటు చేసుకుంటే దేశంలో పండించే పంటలకు రైతాంగానికి మేలైన ధరలు వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు, కరవు కాటకాలకు అన్ని రకాలుగా నష్టపోయే రైతులను ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేయాలన్నారు.

# చేతివృత్తిదారులకు అండగా విశ్వకర్మ యోజన

- దేశంలోనే పశ్చిమ లో నంబర్ వన్ నమోదు
- సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా సముద్రానికి కరకట్ట
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్







నరసాపురం(పీఎం లంక): ప్రభాతవార్త : చేతి వృత్తిదారులకు ఆర్థిక భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో చేసిన ఆలోచనే పీఎం విశ్వకర్మ యోజన అని, రిజిస్ట్రేషన్లలో దేశంలో ఆంధ్రప్రదేశ్, రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానంలో ఉన్నాయని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు. నరసాపురం మండలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెద్దమైన వారిలంక (పి.యం లంక) గ్రామాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. వీరు పీఎం లంక గ్రామాన్ని సన్సద్ ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకోవడం జరిగింది. గత మూడేళ్లుగా గ్రామం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పలు కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగింది. వాటిలో డిజిటల్ భవన్ నిర్మాణం చేసి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, త్రాగునీటి వసతి, రోడ్ల నిర్మాణం, సముద్రం గ్రామంలోనికి చొచ్చుకొని రాకుండా ప్రాజెక్ట్ ను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పీఎం విశ్వకర్మ యోజన సమావేశంలో మాట్లాడుతూ నైపుణ్యంతో దేశం యొక్క నవ నిర్మాణ కల్పన జరుగుతుందన్నారు. చేతివృత్తుల వారి గురించి ఎవరు ఆలోచన చేయలేదని, వారికోసం మన ప్రధానమంత్రి గొప్ప ఆలోచన చేసి పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చేతి వృత్తిదారులు వేరే పనికి వెళ్లలేరని, వారు పేదలకు మధ్యతరగతికి మధ్య ఉన్న తరగతిగా ఉన్నారన్నారు. వారి వారి వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచేందుకు శిక్షణ ఇచ్చి, శిక్షణాకాలం ఏడు రోజుల్లో రోజుకు రూ.500/– లు చొప్పున స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, 15 వేల రూపాయలు విలువ కలిగిన నాణ్యమైన టూల్ కిట్ ను కూడా అందజేయడం జరుగుచున్నదన్నారు. వీరు ఆర్థికంగా సొంతంగా ఎదిగేందుకు బ్యాంకు రుణ సదుపాయాన్ని కూడా తక్కువ వడ్డీతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో 750 జిల్లాలు ఉన్నాయని అన్ని జిల్లాల్లో పశ్చిమగోదావరి జిల్లా పీఎం విశ్వకర్మ కింద ఎక్కువ రిజిస్ట్రేషన్ లను నమోదు చేసుకొని దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. మారుమూల ప్రాంతంలో డిజిటల్ భవన్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చాలామంది సందేహాన్ని వ్యక్తం చేశారని, నేడు అది పరిపూర్ణంగా కొనసాగుతూ ఎంతోమందికి నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు, పలు కంపెనీలలో ఉద్యోగాలను కూడా పొందడం జరిగిందన్నారు. నేడు పీఎం లంక శిక్షణా నైపుణ్య కేంద్రం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇవ్వడంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ గ్రామాన్ని నేను దత్తత తీసుకోలేదని గ్రామ ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారని వారికి ఏదో ప్రయోజనం నా వంతుగా చేకూర్చాల్సి ఉందన్నారు. మూడు పర్యాయాలుగా పీఎం లంక గ్రామాన్ని సందర్శించడం జరిగిందని గ్రామ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. ఆడపడుచులు, ఆడపిల్లలు నైపుణ్య శిక్షణ ద్వారా స్వయంగా ఎదిగేందుకు ఈ శిక్షణా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**సముద్రంనీరు గ్రామంలోనికి చొచ్చుకుని కాకుండా ప్రపంచంలోనే ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్ట్ అమలు..**

సముద్రం నీరు తరచూ గ్రామాన్ని ముంచెత్తడంతో గ్రామ ప్రజల ఇబ్బందులు, ఆస్తి నష్టం తదితరులు జరుగుతున్నాయని, సముద్రం నీరు గ్రామంలోనికి చోచ్చుకు రాకుండా నూతన టెక్నాలజీతో ప్రాజెక్ట్ ను డిజైన్ చేయడం జరిగిందని, దీనికి



7వ పేజీలో


## మితిమీరిన వేగంతో విన్యాసాలు చేస్తే సుమోటోగా కేసులు నమోదు చేస్తాం : కలెక్టర్ హెచ్చరిక



ప్రభాతవార్త–ఏలూరు : రహదారుల్లో ద్విచక్ర వాహనాలతో మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ ఆపై విన్యాసాలు చేస్తూ ఆయా వీడియోలను వైరల్ చేసే ఆకతాయిలపై సుమోటాగా కేసు నమోదు చేయాలని ఎస్పీకి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. 32వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే యువకులను గుర్తించి వారిపై సుమోటోగా కేసులు నమోదు చేయాలన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు రహదారులపై ఎదుటి వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ టూ వీలర్లపై మితిమీరిని వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. జాతీయ రహదారులకు ప్రక్కన వున్న గ్రామాల నుండి ప్రజలు రోడ్డు దాటి వెళ్లవలసిన సమయంలోను, అపసవ్య దశలో వాహనాలు నడిపే సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటువంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని గుండుగొలను వద్ద ఫుట్ పాత్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏలూరు నగరంలో రూ.2 కోట్లతో రహదారి గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్అండ్ బి రహదారులు మెయింటినెన్స్ కు గ్రాంటు వచ్చిందన్నారు. సమాజంలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికుల ప్రాణాలు కాపాడే రథసారధులని పేర్కోన్నారు. గ్రామీణ రహదారుల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి డ్రైవ్ చేస్తూ ఎదురెదురుగా డీకొట్టి ప్రమాదాల బారిన పడి ఒక్కోసారి కాళ్ళు చేతులు, లేదా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2022వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు మూలంగా లక్షా 68 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 3.80 లక్షల మంది గాయాల బారిన పడ్డారన్నారు. కార్య క్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, డిఎస్పీ ప్రభాకర్, జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి వరప్రసాద్, ఆర్టిఓ కె. శ్రీహరి, ఎంవిఐలు కెవిఎస్ ప్రసాద్, జి.ప్రసాదరావు, జి.నాగమురళి, రహదారి భద్రత వైద్యురాలు జి. మౌనిక, పంచాయితీరాజ్ ఎస్ఇ, జిల్లా స్థాయి ఆర్టిఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ కో –ఆర్డినెటర్లుగా శిక్షణ పొందిన వారికి ఆర్టిఓ అధికారులు కలెక్టర్, ఎస్పి చేతుల మీదగా సర్టిఫికెట్స్ అందజేశారు.

# తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపిస్తాం

### - ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు



నిడమర్రు ప్రభాతవార్త :రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి అధ్యక్షతన అడవికొలను గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అడ్డుకోవాలంటే జనసేన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడ్డాక అన్ని రంగాలు అధోగతి పాలయ్యాయి అన్నారు. రాష్ట్రంలో కనీస అవసరమైన రహదారుల మరమ్మత్తులు కూడా నోచుకోలేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అడవికొలను గ్రామ ప్రజలు చాలా కాలంగా సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రభుత్వ ఏర్పడిన వెంటనే రహదారి నిర్మిస్తామని రహదారి నిర్మాణానికి గతంలో శంకుస్థాపన చేశామని పనులు ప్రారంభం కాక అనిధులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పోశింశెట్టి రామ్మూర్తి, పైడికొండల శివాజీ. సంబంగి రంగారావు పాపాలు మురళి ఆది రెడ్డి చంద్రరావు పైడికొండల ఏసు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు



# వచ్చాడయ్యో... సామి పేదలకు బాధితులకు కొండంత అండ

## కొత్త కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



నరసాపురం: ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ పై వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మంగళవారం ఉదయం తొలుత నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ గా భీమవరంలో బాధ్యతలు తీసుకోవలసి ఉండగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పెనుగొండ, పి యం లంక పర్యటన నేపథ్యంలో వారిని అనుసరించడం జరిగింది. తొలుత నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ కి భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు పుష్పగుచ్చంతో సాదరంగా ఆహ్వానం పులికారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ నరసాపురం పూర్వపు సబ్ కలెక్టర్ గా పనిచేసిన సందర్భంలో వున్న సిబ్బంది ఒక్కొక్కరిగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని, వారితో ఫోటోలు దిగారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు రికార్డ్ రూమును కూడా ప్రత్యేకంగా పరిశీలించి పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు.

**నరసాపురం తెలుగు మాస్టర్ సీతారామాంజనేయ మూర్తి కి జిల్లా కలెక్టర్ ఆప్యాయ పలకరింపు...**

జిల్లా కలెక్టర్ నరసాపురం సబ్ కలెక్టర్ గా పనిచేసిన కాలంలో తెలుగు నేర్పించిన మాస్టర్ ఏ సీతారామాంజనేయ మూర్తి (రాంబాబు) జిల్లా కలెక్టర్ ను నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ హోదాను మరిచి ఒక మాస్టర్ వద్ద విద్యార్థి ఎలా ఉంటారో, ఎలా మాట్లాడుతారో అటువంటి ఆహా భావాలతో ఆప్యాయంగా పలకరించిన సందర్భం ఎంతో ఉన్నతంగా ఉంది. కలెక్టర్ సుమిత్ కుమార్ ఎక్కడకు బదిలీ అయ్యారంటే పేదలు బాధితులు ఎంతో ఆనందించారు. ఆయన వారి పట్ల చూపే ఆదరణ సబ్ కలెక్టర్ గా ప్రతి ఒక్కరికి తెలుసు. బాధితుల గుండె చప్పుడు వినే శక్తి గల వ్యక్తి కలెక్టర్. అందుకే జిల్లాలో అందరూ ఆయన వచ్చారంటే ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, ఆర్డీవో పరిపాలనా అధికారి రామకృష్ణ, తహశీల్దారు యన్ యస్ యస్ ప్రసాదు, పురపాలక సంఘం కమీషనరు డా. కె వెంకటేశ్వర రావు, జిల్లా కలెక్టరేటు ల్యాండు పర్యవేక్షకులు సిహెచ్.రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు ఏ.సీతా రామాంజనేయ మూర్తి (రాంబాబు), ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, విఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు జన్మభూమి కమిటీలు - నేడు వాలంటీర్ల వ్యవస్థ

- రెండిటికీ వ్యత్యాసం చూడండి
- రెండోసారి జగన్ ముఖ్యమంత్రి చేసే బాధ్యత వాలంటీర్లదే
- నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు పిలుపు

చాట్రాయి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజల వద్ద లంచాలు తీసుకుని పథకాలు అమలు చేశారని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థకు రూపకల్పన చేసి పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు పురస్కార అవార్డులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను జన్మభూమి కమిటీలుగా ఏర్పాటు చేసి పచ్చ చొక్కా వేసుకున్న వారికే పథకాలు వర్తించే విధంగా పాలన సాగించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం లేకపోతే ప్రభుత్వ పథకం అందనివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. పెన్షన్ కు అన్ని అర్హతలు ఉండి 70 ఏళ్ల ముసలి వాళ్ళని సైతం జన్మభూమి కమిటీ సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేసిన విషయం అందరికీ తెలిసిందే అని చెప్పారు. కానీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజునే వాలంటరీ వ్యవస్థను రూపొందించారని దీనిలో పార్టీలకు అతీతంగా పథకాలు అందే విధంగా వాలంటీర్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. అర్హత ఉంటే పార్టీతో సంబంధం లేకుండా పథకాలను అమలు చేయాలని ఏ రాజకీయ నాయకుడు సిఫార్సు చేయాల్సిన అవసరం లేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. ఈ విధానం భారతదేశంలో ఎక్కడ లేదని 40 పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. రాబోయే ఎన్నికలలో తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే బాధ్యత వాలంటీర్లు పైనే ఉందని మీకు కేటాయించిన 50 ఇళ్లలో ప్రతి ఇంటికి ఎంత పైకం అన్నిందో ఆ కుటుంబ సభ్యులకు వివరించి జగనన్న పాలన పై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత మీపై ఉందని చెప్పారు. వాలంటీర్లు మీదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోటి ఆశలు పెట్టుకున్నారని అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ 60 రోజులు అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. 40 పథకాలకు గాను 200 సార్లు జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కారని రాబోయే ఎన్నికల్లో రెండు బటన్లు ప్రజలు నొక్కితే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని తెలియ చెప్పాలని ఆయన కోరారు. చాట్రాయి మండలంలో సేవారత్న అవార్డులను ఐదుగురు వాలంటీర్లు దక్కించుకోగా వారికి ముందుగా కాంస్య పథకం, ప్రశంసాపత్రం,



30,000 నగదు బహుమతి అందజేయగా మిగిలిన 285 మంది వాలంటీర్లకు ప్రశంస పత్రం తో పాటు 15000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీపీ లంకా నిర్మల, పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు, పామర్తి ఎంపీపీ నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, పర్సా చెన్నారావు, పర్సా సత్యనారాయణ, పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుల్ల రాజా, మిద్దె బాలకృష్ణ, మిద్దె శివాజీ,సంకు సత్యనారాయణ,చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి అమానుషం

చాట్రాయి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : రాప్తాడు లో ముఖ్యమంత్రి సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ శ్రీకృష్ణ పై దాడి చేయడం పట్ల చాట్రాయి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులపై దాడులు చేయటం అమానుషమని చాట్రాయి ప్రెస్ క్లబ్ చైర్మన్ నెల్లూరు కృష్ణారావుఅన్నారు. ఈ మేరకు చాట్రాయ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మంగా కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ద్రోణం రాజు శ్రీనివాస్ రావు, ఇ.వి శ్రీనివాసరావు,దుర్గం పుల్లారావు, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీగా బిజెపి అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి ఖాయం
### ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్

చాట్రాయి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రధాని మోడీ పాలనలో తీసుకున్న పలు విప్లవాత్మక నిర్ణయాలతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో దూసుకువెళ్తోందని, ఏలూరు ప్రాంత అభివృద్ధికి గారపాటి చౌదరినీ ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్ సినీ గాయకులతో కూడిన బృందం మంగళవారం చాట్రాయి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. చాట్రాయి మండలంలోని చనుబండ, చిన్నంపేట, చాట్రాయి, మర్లపాలెం గ్రామాలలో పర్యటించి ప్రధాని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, 16 సంవత్సరాలగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి,నవీన్, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అలరించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహం నింపాయి.




మోడీ అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, కేంద్రంలోనూ ఏలూరులోనూ బిజెపి అధికారంలో ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓబిళ్ళలేని రాజా , బి శ్రీకర్, ఆదిమూలం నాగమోహన శర్మ, పోతిరెడ్డిపల్లి చెన్నారావు, బి.గోపి తదితరుల పాల్గొన్నారు.

## కేఎస్ గట్టు లో ప్రారంభించిన రేపటి కోసం పాదయాత్ర .

అత్తిలి – ఫిబ్రవరి 20( ప్రభాత వార్త ):చెడు మీద మంచి చేస్తున్న పోరాటమే రేపటి కోసం పాదయాత్ర అని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సకల జనుల్లో చైతన్యం తెచ్చేందుకు పాదయాత్రను చేపట్టినట్లు ఆయన వివరించారు. తణుకు నియోజకవర్గం లోని గ్రామాల లో ఆరిమిల్లి రాధాకృష్ణ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇంటిదగ్గర మాతృమూర్తి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆరిమిల్లి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అత్తిలి మండలం కేఎస్ గట్టు గ్రామం వద్ద పాదయాత్ర ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు తోట సీతామహాలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ 2014- 19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. అసమర్ధ అవినీతి పరిపాలనకు చరమగీతం పాడే దిశగా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు పాదయాత్ర ద్వారా అకళింపు చేసుకుని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ,జనసేన ప్రభుత్వం ఏర్పాటయ్యాక అన్ని వర్గాలకు మంచి చేసేందుకు పనిచేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన కేఎస్ గట్టు నుంచి మొదలుపెట్టడం ఆనవాయితీ గా వస్తోందని అన్నారు. ఈ పాదయాత్రను కూడా ఇక్కడి నుంచే ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ ఎంపీ తోట సీతామహాలక్ష్మి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా రాధాకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం కె ఎస్ గట్టు గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. . దారి



పొడవునా స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఆరిమిల్లి రాధాకృష్ణ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బసవ రామకృష్ణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, తణుకు పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకన్నబాబు, పశ్చిమగోదావరి జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు చుక్క సాయి బాబా, తణుకు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తోట నాగేంద్ర , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, ఇరగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ తణుకు పట్టణ అధ్యక్షులు కలగరం వెంకటకృష్ణ, ఆల్తి సత్యనారాయణ, ఒమ్మి రాంబాబు,పోతినేటి శ్రీనివాస్, బొంతు శ్రీనివాస్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## మెగా డీఎస్సీ కోసం ధర్నా.



అత్తిలి – ఫిబ్రవరి 20( ప్రభాత వార్త ):దగా డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ ముద్దు నినాదం తో ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తణుకు లో పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు ఇంటి వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు మాట్లాడుతూ నిరుద్యోగులను జగన్ ప్రభుత్వం ధగ చేసిందని వెంటనే మెగా డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో అంకెం సీతారాం, సోము నాగకేశవ్, దిరిసిపో రామకృష్ణ, కోరిపల్లి సత్యనారాయణ, పప్పు కాశీ, ఆకులసాయి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహా స్వామి కి ప్రత్యేక పూజలు

అత్తిలి – ఫిబ్రవరి 20( ప్రభాత వార్త ): భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గుమ్మంపాడు లో గల సుబ్రహ్మణ్య గో మహాలక్ష్మి సమేత వరాహ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారికీ ప్రత్యేక అర్చనలు చేసారు. వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .ఆలయ ప్రధాన నిర్వాహకుడు పులవర్తి రవీంద్ర ఫణిగోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ , గిరిజ , పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం జరిపారు. అత్తిలి బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గల వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారికీ ప్రత్యేక అర్చనలు అభిషేకాలు జరిపారు . విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో భక్తులకు పూజలు జరిపి ప్రసాద వితరణ చేసారు.. అత్తిలి వేణు గోపాలస్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకుడు వాడపల్లి సింగరాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకం , అర్చనలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## చేతివృత్తిదారులకు అండగా విశ్వకర్మ యోజన
**ఒకటి తరువాయి**

కేంద్రం నుండి జనవరిలో పర్యావరణ అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మణిహారం డిజిటల్ భవనం ఆర్థిక మంత్రి బుగ్గన ఇతరులు కోసం చేసే మంచి పనులకు భగవంతుడు పూర్తి ఆశీస్సులు ఉంటాయి : రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.మూడు ఏళ్ల క్రితం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనతో తీరప్రాంతం పెద్ద శిక్షణా భవన్ కడుతున్నారు అంటే అంత అవసరమా అనుకున్నామన్నారు. కాని ఈ రోజు తీరప్రాంతానికి డిజిటల్ భవనం యువతీ, యువకులకు ఒక మణిహారం అన్నారు. తక్కువ కాలంలో 1,500 యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం, ప్లేస్మెంట్ లెటర్స్ అందజేయడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీరప్రాంతం అంటే ఎంతో ప్రేమ, అభిమానాలు ఎక్కువ అని అందుకు ఉదాహరణే ఈ అధునాతన డిజిటల్ భవనం అన్నారు. చేతి వృత్తులు వారికి సమాజంలో ఎన్నో ఇంబ్బందులు ఉంటాయని, ఆ ఇబ్బందులను తొలగించడానికే ప్రధాన మంత్రి విశ్వకర్మ యెజన ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పి యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, పశ్చిమగోదావరి జిల్లా తీర ప్రాంతంలో డిజిటల్ కమ్యూనిటీ భవనం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. విశాఖపట్నంలో నౌకలు, పడవలు తదితర వాటిని తయారు చేయుటకు రిపేర్లు చేయుటకు యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమం ఇస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలకు పరీక్షలు మందులను ఇచ్చి ఆదుకునుటలో, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో ప్రజలకు మంచి సేవలు అందించుటకు కేంద్ర సహకారం ముఖ్యంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎంతో సహకారం అందించారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ ముదునూరి ప్రసాద రాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఏకైక పేరు ప్రాంతం నా నియోజకవర్గంలో ఉండటం, ఈరోజు ఎంతో అభివృద్ధి చెందడం చాలా ఆనందంగా ఉందన్నారు.నియోజక వర్గంలో తీర ప్రాంతంలో రెండు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు, అభినందనలను తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ దేశంలోనే మన రాష్ట్రం మన పశ్చిమగోదావరి జిల్లా ఎక్కువగా ఉపయోగించు కున్నామన్నారు. ఈ డిజిటల్ భవనం ద్వారా 1500 మంది యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేయటం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. నరసాపురం నియోజక వర్గంలో ప్రత్యక్షంగా, పరోక్షంగాను 25 వేల మంది లేసు అల్లికలుపై ఆధారపడి సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారన్నారు. తీర ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నామని, కొన్ని ఇంకా పనులు జరుగుతున్నాయని తీర ప్రాంత రూపు రేఖలు మారబోతున్నాయన్నారు. ట్రైనింగు పూర్తి చేసుకుని సర్టిఫికెట్లు తీసుకున్న వారు మంచి ఉద్యోగంలో స్థిరపడాలని, మా ఆశీస్సులు ఎల్లప్పుడు యువతపై ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శంషేర్ సింగు రావత్, స్కిల్ డవలప్మెంటు కార్యదర్శి యస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవియస్ సత్యనారాయణ, భీమవరం ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, జెడ్పీటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ నాగ రాజు, బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట గంగరాజు, నియోజక వర్గ కన్వీనరు పులపర్తి వెంకటేశ్వర రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరి బాబి, మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు భయపడి పవన్ కేసు

ప్రభాతవార్త నిడమర్రు :భీమడోలు మండలం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై అక్రమంగా క్రిమినల్ కేసును బనాయించిన ఈ అసమర్థత ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ కక్ష్యాపూరిత చర్యలో భాగంగానే పవన్ కళ్యాణ్ పై కేసుని నమోదు చేసింది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం అని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ చూస్తే ఈ ముఖ్యమంత్రి కి భయంపుడుతుందని అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే ఈ నియంత పాలనను తరిమికోడతారని అన్నారు కార్యక్రమంలో భీమడోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తి మధన్ జనసేన నాయకులు వెజ్జు రాంబాబు సూరత్తుల అయ్యప్ప తాటి మళ్ళ రామ్మూర్తి దౌలురి సునీల్ లక్కాకుల శ్రీను నీలం అజయ్ గారు నిమ్మకాయ గణ ఈత కోట సత్య కృష్ణ




భీమన దుర్గా కనుమూరి లీల కృష్ణ పంతం నరసింహ మూర్తి ,రాము అన్నదాసు కళ్యాణ్ చిట్టూరి సతీష్ వణం శ్రీ హరి , అడ్డాల శ్రీనివాసు యర్రంశెట్టి రాజా యర్రంశెట్టి వాసు ఇల్లిందల సురేష్ వర్ధినేడి సాయి తేజ మీసాల హరి బాబు బ్రహ్మం ముదునూరి ప్రసాద్ ,టీడీపీ నాయకులు ఈతకోట బాబీ ముప్పిరిశెట్టి సుబ్రహ్మణ్యం శేషపు గిరి కమ్మ పద్మ ఈతకోట తాతజీ బూర్ల రామకృష్ణ మరియు నియోజకవర్గం ముఖ్య నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు

## వాసవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర, ఫిబ్రవరి–20, ప్రభాతవార్త: పెనుగొండ వాసవి పంచమ ఉత్సవాలు సందర్భంగా వాసవి అమ్మవారిని మంగళవారం ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజును ఆలయ ట్రస్ట్ చైర్మన్ పి.గోవిందరాజులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటము, ప్రసాదము అందజేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు, సిబ్బంది చేసిన ఏర్పాట్లు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నట్లు శ్రీ రంగనాథరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన జేసీ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్కడ అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అస్వస్థతపై విచారణ చేసి, నివేదిక ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థుల మెరుగైన వైద్యం నిమిత్తం నిపుణులు కలిగిన ఆసుపత్రులకు తరలించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యం కుదుట పడిన తర్వాతే ఆసుపత్రి నుంచి పంపించాలని తహసీల్దార్‌కు సూచించారు. ఆమె వెంట గిరిజన సంక్షేమ శాఖ ఈఈ నాయుడు, ఇన్‌ఛార్జీ తహసీల్దార్ కే.వరలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబి కమల, డీటీ రమేష్,



వీఆర్వో సురేష్, ఆసుపత్రి హెచ్‌డీఎస్ కమిటి సభ్యుడు ఆర్.భావన రుషి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని యదేచ్ఛగా ఇసుక మైనింగ్. ఇళ్లల్లోకి దూసుకుపోయిన ఇసుక టిప్పర్ .

ముదినేపల్లి. ఫిబ్రవరి 18( ప్రభాతవార్త). ఎక్కడో ఓబులాపురం గనులలో తవ్వకాలు జరిగినట్టు అదే తరహాలో ముదినేపల్లి మండలంలోని చోటా ,మోటా నాయకులు అధికార పార్టీ అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఇసుక కనబడితే చాలు పచ్చటి పంట పొలాలను, చేపల చెరువులను విచ్చలవిడిగా రాత్రి పగలు అనే తేడా లేకుండా బుసకలు లక్షల రూపాయలకు జిల్లాలు తరలిస్తున్నారు. మండలంలోని పెద్దగొన్నూరు గ్రామంలో ఈ తంతు జరుగుతుంది. ఇటీవల చేపల చెరువులో జరుగుతున్నటువంటి ఇసుక తవ్వకాలను రెవెన్యూ అధికారులు నామ్ కే వాస్తు అన్న సామెతల తూతు మంత్ర తనిఖీలు నిర్వహించి కేవలం ఒకరోజు మాత్రమే నిలుపుదల చేసి మేము ఉన్నాము అని చెప్పుకున్నారు . మరచటి రోజు నుంచి యధావిధిగా మైనింగ్ బాబులు ఇసుకను తరలిస్తున్నారు. రాత్రులు ఇండ్ల మధ్య నుంచి టన్నుల లోడుతో టిప్పర్లు వెళ్లడంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ఇల్లు భూ ప్రకంపనలు సృష్టించటంతో చంటి పిల్లలు, ముసలి వాళ్లు ఈ భారీ వాహనాలు



ఎవరి ఇంటి మీదుగా తీసుకుపోతాయోనని ఆగ్రామస్తులు ప్రాణ భయంతో వనికి పోతున్నారు. శనివారం రాత్రి ఒక ఇసుక టిప్పర్ శ్రీహరిపురం స్టేట్ రహదారి ప్రక్కన ఉన్నటువంటి ఇంటి మీదకు దూసుకుపోయి పార్కింగ్ లో ఉన్నటువంటి కారును ఢీ కొట్టి ఆగింది ప్రమాదవశాత్తు కారులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమ మైనింగ్ లు చేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వైకాపా ప్రభుత్వం రెండు నెలల్లో కనుమరుగవుతుంది మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, ఫిబ్రవరి–20, ప్రభాతవార్త: రెండు నెలల్లో వైకాపా ప్రభుత్వం రాష్ట్రం నుండి కనుమరుగవుతుందని మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గ టిడిపి–జనసేన అభ్యర్థి పితాని సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం పెనుగొండ మండలం నడికుడిలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు అభివృద్ధి చేయలేదంటూ సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర మంత్రులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చంద్రన్న బాటల ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్–ప్లాన్ నిధులతో అభివృద్ధి పరిచమని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం ఎక్కడ? అభివృద్ధి చేసిందని సూటిగా ప్రశ్నించారు. నాలుగున్నర ఏళ్లలో రోడ్ల గుంతలు పూడిక చెయ్యలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ పేరిట దళితులకు అంతే విదేశీ విద్యను దూరం చేసి గనుడు జగనన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, టిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు, రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ గుత్తుల లోకేష్, కుమార్ జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రామోజు శివప్రసాద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

పెనుమంట్ర, ఫిబ్రవరి–20, ప్రభాతవార్త: పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి కోసం అలంకరించేందుకు కేజీన్నర బంగారంతో తయారు చేయించిన బంగారు కిరీటం అమ్మవారికి అలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్ద కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ, ఆలయ కార్యవర్గం సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రి సీతారామన్ అమ్మవారి కిరీటానికి చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఆలయ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులకు ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఫుడ్ పాయిజన్‌తో జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థులు కోలుకుంటున్న సందర్భంగా వైద్య బృందానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచి తదుపరి ఇంటికి పంపించాలన్నారు. ఫుడ్ పాయిజన్ అంశంపై సత్వర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంక



కాంచన మాల, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జ్ సొలస రవికుమార్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాజకీయాలకతీతంగా కాపు జేఏసీ రక్షణ కవచంగా పనిచేస్తుందని కాపు జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని జేఏసీ ముందుకు వెళ్తుందని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. జంగారెడ్డిగూడెం సౌభాగ్య కాంప్లెక్‌సలో మంగళవారం కాపు జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్ధన్ మాట్లాడుతూ 25 శాతం ఉన్న కాపు వర్గాలు రాజ్యాధికారం వైపు వెళ్ళాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన విధంగా కాపు సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహా బీసీ రిజర్వేషన్ పెంచి కాపు, తెలగ, బలి, ఒంటరిలకు 10 శాతం రిజర్వేషన్



కల్పించాలన్నారు. జేఏసీ రాష్ట్ర నాయకులు ముత్యాల రామదాసు, నల్లా విష్ణు, వాసిరెడ్డి ఏసుదాసు, మంచాల సాయిసుధాకర్, నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ రావూరి కృష్ణ, కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శ్రీరాములు, విజ్జు వెంకటస్వామినాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, అచ్యుత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ ఉమా భూలేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన



వీరవాసరం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా ములేశ్వర స్వామి వారికి మంగళవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నుదురుపాటి కోదండ రామమూర్తి -సీతామహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి గరిక పూజ, మూలేశ్వర స్వామి వారికి వివిధ రకముల పళ్ళ రసములతో అభిషేకములు ఘనంగా జరిగినవి. అనంతరం లక్ష బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన , దేవేరులకు 12 రకముల దివ్య హారతులు సమర్పించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినిమయము ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో నుదురుపాటి బాల గంగాధర్ శాస్త్రి, రామ శర్మ, భానుమూర్తి, ఆలయ పూజారి కారుమంచి రఘురామ శర్మ, దేవస్థానం చైర్మన్ కాయల నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో గా

## బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్



నిడదవోలు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా అసిస్టెంట్ కమిషనర్ వి. హరి సూర్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కార్యనిర్మాణ అధికారిగా పనిచేసిన బళ్లా నీలకంఠం సామర్లకోట పంచారామ క్షేత్రానికి బదిలీ అయ్యారు. శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ స్థాయికి అప్గ్రేడ్ కావడంతో ఆసరవెల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం నుండి సూర్యప్రకాష్ బదిలీపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్ ధర్మకర్తల మండలి సభ్యుల ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను కలిసిన పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడతానని అన్నారు. ఆలయ సిబ్బంది భక్తులు దాతల సహకారం ప్రజాప్రతినిధుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# మద్ది ఆలయాన్ని దర్శించిన తెలంగాణా మంత్రి 'తుమ్మల'



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని మంగళవారం తెలంగాణా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. కాగా, ఆలయానికి మధ్యాహ్నం వరకు ఒక లక్షా 49వేల 222 రూపాయలు భక్తుల ద్వారా చేకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ నిత్యాన్నదాన సత్రంలో 1500మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షించారన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడి దారుణం



పాలకొల్లు (పోడూరు), పిబ్రవరి-20, ప్రభాతావార్త: చిత్తూరు జిల్లా రాప్తాడు లోని సిద్ధం సభలో ఇటీవల వైయస్ జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభను ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై,అమానుషంగా మూకుమ్మడి దాడి చేయడం దారుణం అని పాలకొల్లు ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అన్నారు. దాడికి పాల్పడిన ముష్కరులపై తక్షణం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో పత్రిక స్వేచ్ఛను హరిస్తూ ఇటువంటి దాడులకు పాల్పడకుండా దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సంఘటన పై రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించి మీడియాపై జరుగుతున్న దాడులను తీవ్రంగా పరిగణించి దోషులపై సకాలంలో కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని కోరుతూ మంగళవారం పాలకొల్లు మండల తాసిల్దార్ ,(మెజిస్ట్రేట్ ) ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియామిత్రులు మెమోరడం ఇవ్వడం జరిగింది.

# దుష్ట పాలనకు చర్మ గీతం పాడండి..

## ఎమ్మెల్యే రామరాజు పిలుపు...



ఉండి. ఫిబ్రవరి20. ప్రభాతవార్త : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుష్టపాలనకు చర్మ గీతం పాడాలని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎండగండి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం , ఇంటింటికి రాంబాబు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రామరాజు కు స్థానిక మహిళలు హారతులతో భ్రమరాథం పట్టారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట అరాచక పాలన సాగుతుందని విమర్శించారు. ఒక్క ఛాన్స్ తో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా చేశారని ఎద్దేవ చేశారు. రెండోసారి అవకాశం ఇస్తే ప్రజలు నానా కష్టాలు పడవలసి వస్తుందని రాష్ట్రం నుంచి ప్రజలు వలస పో వలసి వస్తుందని పేర్కొన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం, జనసేన పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రపంచ మాతృ భాషా దినోత్సవ వేడుకలు




భీమవరం టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నాయని, మన తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, తెలుగు భాషా ఒన్నత్యంపై బాల బాలికల్లో తెలియజెప్పేలా చేస్తున్న ఈ కార్యక్రమాలు ఒక స్పూర్తిదాయకమని తెలుగు పండితులు, రచయిత కలిగొట్ల గోపాలశర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ప్రపంచ మాతృ భాషా దినోత్సవ వేడుకలను, ర్యాలీ, తెలుగు తల్లికి నీరాజనాలు అంటూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలుగు తల్లి విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. గోపాల శర్మ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తెలుగు భాషా స్పూర్తి అనే అంశంతో ప్రతిజ్ఞ నిర్వహించి ఈనెల 26న ముగింపు వేడుకలను ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, అన్ని పాఠశాలలు, కళాశాలలో పోటీలను నిర్వహించి గెలుపొందిన వారిని బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, తెలుగు ఉపాధ్యాయులు సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం





వీరవాసరం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20: మండలంలోని నవుడూరు జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి స్నపన తిరుమంజనం, స్వామివారిని పెండ్లి కుమారుని చేయడం, అమ్మవారి ని పెండ్లి కుమార్తె ను చేయడం, అంకురార్పణ, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన అనంతరం స్వామి వారికి దివ్య తిరుకళ్యాణోత్సవంను పండితులు వాడపల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద సుమారు 15 రకాల పిండి వంటలతో అన్న సమారాధనను నిర్వహించారు. సుమారు 3 వేల మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను పెదమైనవాని లంక గ్రామం విచ్చేసిన సందర్భంగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రభాతవార్త నరసాపురం

# అభివృద్ధిపై సిద్ధమా జగన్... ?



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : గత టీడీపీ ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధిపై సిద్ధమా జగన్ అంటూ పలువురు టీడీపీ కౌన్సిలర్లు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు సెల్ఫీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, మాజీ కౌన్సిలర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, కొంచాడ ప్రసాద్, కోలా శ్రీనివాస్, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, పోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యలో ఫ్యామిలీ ఫెస్ట్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్లో భాగంగా కుటుంబ వ్యవస్థలోని గొప్పదనాన్ని తెలియజేయడానికి మంగళవారం ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడానికి అష్టనియమాలైన బాధ్యత, నిజాయితీ, భద్రత, గౌరవం, ప్రేమానురాగాలు, అర్థం చేసుకోవడం, సంబంధ బాంధవ్యాలు, నమ్మకంపై ఆధారపడి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలు కడిగి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎస్.పార్థసారధి, ఆర్ఐ సీహెచ్. ఉదయభాస్కర్, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ వెంకట్, ఏవో కే.శ్రీనివాస్, డీన్ వై.మురళి, సీ-ఇన్ఛార్జ్ ఎన్.సత్యనారాయణ, ప్రైమరీ ఇన్ఛార్జ్ రజనీరాణి, ప్రీప్రైమరీ ఇన్ఛార్జ్ సీహెచ్.జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వాలంటీర్లకు పురస్కారం



భీమవరం టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : త్యాగరాజు భవనం లో భీమవరం పురపాలక సంఘం వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర సేవా రత్న సేవా వజ్ర పురస్కారాలను బుధవారం అందజేశారు. భీమవరం సంబంధించి వజ్ర -01 సేవా రత్న-06 సేవా మిత్ర - 706 అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం భీమవరం పట్టణ వైస్సార్సీపీ అద్యక్షులు తోట భోగయ్య, ఏం సి చైర్మన్ కోటిపల్లి బాబు, చిన్నిమిల్లి వెంకటరాయుడు, ఏ ఎస్ రాజు, మానుకొండ ప్రతీప్ కుమార్, చల్ల బోయిన సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పణకు ఫిబ్రవరి 29 ఆఖరు తేది.



భీమవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు (పెన్షనర్స్ వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్లు) సమర్పించడానికి 29 ఫిబ్రవరి 2024 ఆఖరి తేది అని పశ్చిమ గోదావరి జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారి అడారి గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క పెన్షనర్ తమ దగ్గరలోని ఉప ఖజానా కార్యాలయములో గాని, ఆన్ లైన్ లోగాని, స్థానిక పోస్ట్ ఆఫీసులలో గాని దగ్గరలో ఉన్న నెట్ సెంటర్ లలో గాని లైఫ్ సర్టిఫికెటు వేయవచ్చునన్నారు. లైఫ్ సర్టిఫికెటు సబ్మిట్ చేయని పెన్షనర్లకు సంబందించి మార్చ్ 2024 పెన్షన్ ఆపివేయబడునని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించటానికి ఉప ఖజానా కార్యాలయాలకు వచ్చే పెన్షనర్లుకు ఇబ్బంది కలగకుండా స్థానిక ఖజానా కార్యాలయాలలో అన్ని మౌలిక సదుపాయాలు కలుగచేశామన్నారు. ఫ్యామిలి పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు తోపాటుగా నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్లు, నాన్ రీ మ్యారేజ్ సర్టిఫికెట్లు సమర్పించాలని ఆయన కోరారు. పెన్షనర్స్ ఈ సదుపాయాలను వినియోగించుకొని సకాలములో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని, జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారి అడారి గణేష్ తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి...

ఉండి. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని వాంద్రం గ్రామంలో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రామిశెట్టి కిరణ్ కుమార్(30) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే భీమారంలోని వర్మ హాస్పటల్కు తరలించారు. చికిత్స పొందుతూ కిరణ్ కుమార్ మృతి చెందాడు. కిరణ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఎం లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాలురులో టీడీపీ దళిత సమ్మేళనం .




అత్తిలి - ఫిబ్రవరి 20( ప్రభాత వార్త ):బడుగు బలహీన వర్గాలకు ఖచ్చితమైన సబ్ ప్లాన్ అమలు చేసి ఆదుకున్నది తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ ఇన్చార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. . తణుకు నియోజకవర్గంలో సకల జనులకు చైతన్యం తెచ్చే దిశగా ఆరిమిల్లి రాధాకృష్ణ . చేపట్టిన రేపటి కోసం పాదయాత్ర లో భాగంగా పాలూరు గ్రామంలో పర్యటించారు. పాలూరు ఎస్సీ కాలనీలో దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.వైకాపా ప్రభుత్వం హయాంలో దళితులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రాం వంటి మహనీయులు దళితుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఆ మహనీయుల స్ఫూర్తితో చంద్రబాబు ప్రభుత్వం దళితుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేసి పూర్తిస్థాయిలో దళితుల కోసం అందించారని అన్నారు. పాలూరులోని సీసీ రోడ్లను నిర్మించినట్లు , ఇళ్లు కట్టుకోవటానికి సహాయం చేశామని రాధాకృష్ణ వివరించారు. జగన్ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ నిధుల్ని పక్కదారి పట్టించిందని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు.నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో ప్రజల నడ్డి విరిచారని చెప్పారు. తెలుగుదేశం,జనసేన ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అందర్నీ ఆదుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాలూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ,దళిత నాయకులు మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన. సర్టిఫికెట్లు ప్రధానం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పాల్గొన్న ముదునూరి ప్రసాదరాజు. ప్రభాతవార్త నరసాపురం రూరల్



## వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ ఆర్ షాదీ తోఫా నిధులను జమ చేసిన సీఎం జగన్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా కింద 477 మంది లబ్ధిదారులకు రూ.3.52 కోట్ల నిధులను లబ్ధిదారుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళ వారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 5 వ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, దివ్యాంగులు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ తోఫా ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద తల్లిదండ్రులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్ పర్సన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ డిసెంబర్ 2023 త్రైమాసికం లో వివాహం చేసుకున్న 10,132 జంటలకు రూ.78.53 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఘంటా ప్రసాద్, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహం చేసుకున్న అర్హులైన 411 మంది లబ్ధిదారులకు రూ.2.84 కోట్ల



భీమవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారు లకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేటులోని విసి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్ర నాథ్ , గ్రామ వార్డు సచివాలయాల అధికారి కేసిహెచ్ అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభా రాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు వంకా రవీందర్ నాథ్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 411 మంది లబ్ధిదారులకు రూ 2.84 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ చేతులు మీదుగా నమూనా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# ఓటు వేయడంలో నిర్లక్ష్యం తగదు



భీమవరం టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఓటు వేయడంలో నిర్లక్ష్యం తగదని, ఓటు వేయకపోవడం నేరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఓటు హక్కుపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. యూత్ హాస్టల్స్ అసోసియేషన్ చైర్మన్ మట్లపూడి సత్యనారయణ, లయన్స్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయకపోతే ఓటు హక్కు నైతిక విలువలను కోల్పోవడమేనని అన్నారు. జిల్లా రైతు కార్యాచరణ సమితి నాయకులు మేళం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఓటును సద్వినియోగం చేసుకోవడం నైతిక బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటు హక్కు కోసం కొంత సమయం కేటాయించాకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో అర్అర్ డిఎస్ కళాశాల అధ్యాపకులు కే ధనుంజయ రావు, పి అమూల్య రావు, వారణాసి రాధాకృష్ణ, ఎస్ కే చాన్ భాషా, పేరిచర్ల లక్ష్మణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కొడమంచిలి దేవస్థానం నూతన కమిటీ నియామకం



పోడూరు, పిబ్రవరి-20, ప్రభాతవార్త: ఆచంట మండలం కొడమంచిలి దేవస్థానం నూతన కమిటీని నియమించినట్లు మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ మంగళవారం తెలిపారు. ఈ నూతన కమిటీలో శెనం రామకృష్ణ (చైర్మన్), కొల్లేపర వెంకన్నబాబు, ఆదినారాయణ, మన్నె లక్ష్మి,పితాని సత్యవతి-బిసి, మావూరి కుసుమ , కొండేటి వెంకాయమ్మ నూతనంగా నియమింపబడ్డారు. దేవస్థానం కమిటీ సభ్యులు తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే శ్రీరంగ నాదరాజు మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు .సుంకర సీతారామ్ మాట్లాడుతూ, కొడమంచిలి లో ఇప్పటివరకు కాపులకు చైర్మన్ పదవి దక్కలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో కాపులకు అవకాశం దక్కడం అభినందనీయంమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులతో పాటు పార్టీ నాయకులు పితాని గణపతి, కొండేటి వరప్రసాద్, దండు సత్యనారాయణ రాజు, పోలిశెట్టి వనమారాజు మావూరి నాగరాజు, లంక మరియమ్మ, ఆలయ ఈఓ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 13... చింతలపూడి పట్టణంలో మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి ఆధ్వర్యంలో లింగపాలెం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్, చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు రాబోయే పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో తమను మహిళలందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జానకి రెడ్డి చింతలపూడి లింగపాలెం ఎంపీపీలు ముసునూరి వెంకటలక్ష్మి రాంబాబు, జడ్పిటిసి నీరజ, లింగపాలెం మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్ మండల సచివాలయాల కన్వీనర్లు అన్న పనేని శాంతారావు లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొఠారి మోహన్ నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు ఇనుగంటి సతీష్ బాబు కోటగిరి హరీష్ టి శ్రీనివాసరావు, చింతలపూడి పట్టణ సచివాలయాల కన్వీనర్లు దుర్గారావు, చింతలపూడి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు సర్పంచులు హేమలత శాంతారావు రవీంద్రబాబు రమేష్ ర్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# న్యాయం దృష్టిలో అందరూ సమానులే



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : న్యాయం దృష్టిలో ప్రతీ ఒక్కరూ సమానమేనని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పలువురు న్యాయవాదులు సామాజిక న్యాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బండారు లతాకుమారి, వామిశెట్టి హిమబిందు, గెద్దా గాయత్రీ, ప్రధానోపాధ్యాయురాలు లోవ కుమారి తదితరులు పాల్గొన్నారు.


# మండల పరిషత్ సమావేశం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన జరిగింది. పలువురు ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. సమావేశంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీడీవో కేవీ.ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఎం.వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

### -రిజిస్ట్రేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేష



ప్రభాతవార్త–ఏలూరు : గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత సిబ్బందిని అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తంగెళ్లమూడిలోని రజకుల పేటవద్ద సచివాలయాన్ని, శనివారపుపేట సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో చేపట్టిన నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకం కింద లబ్ధిదారుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేసి వెంటనే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 75,447 మంది లబ్దిదారులకు గాను నేటి మధ్యాహ్నం వరకు 56,454 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. తహశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు వారి పరిధిలో వున్న గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి అక్కడి రిజిస్ట్రేషన్ల పనులను గమనించి వేగవంతం చేయాలన్నారు. ఏమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట నగరపాలక కమీషనరు ఎస్.వెంకటకృష్ణ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### -ఐజేయు జాతీయ కార్యదర్శి సోమసుందర్ - ఏపీయూడబ్ల్యూజే, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా



తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: పాత్రికేయులపై దాడుల నిరోధానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాత్రికేయులపై వరుసగా జరుగుతున్న దాడులను నిరశిస్తూ ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా శాఖ, తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం పాత్రికేయులు ధర్నా చేశారు. వరుసగా జరుగుతున్న దాడులను పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి డి.సోమసుందర్ మాట్లాడుతూ పాత్రికేయులను ప్రత్యర్థి రాజకీయ పార్టీల కార్యకర్తల మాదిరిగా చూసే ధోరణి నేతలలో పెరగడం విచారకరమని అన్నారు. పాత్రికేయులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేర్చడానికి వస్తున్నారే తప్ప వారికి యాజమాన్యాల రాజకీయ వైఖరులతో, సంపాదకీయ విధానాలతో సంబంధం లేదని, వారిపై దాడులు చేయడం తగదని, ఇలాంటి అవాంఛిత ధోరణులను పౌర సమాజం ఖండించాలని సోమసుందర్ విజ్ఞప్తి చేశారు. పాత్రికేయులపై దాడుల నివారణకు చతిస్గడ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేశాయని, అటువంటి చట్టాన్ని మన రాష్ట్రంలో కూడా తీసుకురావాలని డిమాండ్ చేశారు. దాడుల నివారణకు గతంలో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో హై పవర్ కమిటీలు ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వం గత నాలుగేళ్ళుగా వాటిని ఏర్పాటు చేయలేదని, కమిటీలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ పై జరిగిన అమానుష దాడి,అమరావతి లో ఈనాడు విలేఖరిపై జరిగిన దాడి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గత రెండు వారాల్లో పలు ప్రాంతాల్లో జరిగిన దాడులు చూస్తే రాష్ట్రంలో పాత్రికేయులకు భద్రత కరువయ్యిందని అర్థం అవుతోందని అన్నారు. దాడులకు కారకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించిన పాత్రికేయులను అభినందించారు. దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులు పెరగడానికి బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న రాజకీయ నేతలు మీడియాకు వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలే కారణమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రోజు నుండి కొన్ని మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు సాగిస్తున్నారని, మీడియాను కట్టడి చేసేందుకు ఒక జీవో తెచ్చారని, అక్రమ కేసులు బనాయించి వేధించారని అన్నారు. అన్ని సభల్లో మీడియా సంస్థలను విమర్శిస్తున్నారని , పర్యవసానంగా వారి పార్టీ కార్యకర్తలు రెచ్చిపోతున్నారని సురేష్ అన్నారు. పాత్రికేయులపై దాడులకు నిరసనగానూ, హక్కుల పరిరక్షణకు ఎలాంటి పోరాటానికైనా వెనుకంజ వేయబోమని స్పష్టం చేశారు. ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు , సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు ధర్నాలో పాల్గొని పాత్రికేయుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. పాత్రికేయులపై దాడులను అరికట్టాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పాత్రికేయులు ఆర్డీవో కే.చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని పై అధికారులకు పంపుతానని ఆర్డీవో హామీ ఇచ్చారు.ధర్నా కార్యక్రమానికి ఏ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి. లక్ష్మయ్య , ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. రవికుమార్ రాజు, కోశాధికారి శీలి రాజు, సహాయ కార్యదర్శి కే.గోపీచంద్, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహియుద్దీన్, ఏ.వి.రామరాజు, పాలడుగు సతీష్, బూర్గుల భాను శ్రీనివాస్ , చిక్కాల రామకృష్ణ , మైలవరపు రవికిరణ్ , వానపల్లి పుండరీ కాక్షుడు, అడపా సూర్య ప్రకాష్, కే.వెంకటరత్నం , శీలి నరేష్, మేకా ఆదినారాయణ, చిట్రోజు కృష్ణ , గంటా శ్రీనివాస్, నాగేశ్వరరావు, సునీల్ , తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ రామ్మోహన్ రావ్ నాయుడు. ప్రభాతవార్త నరసాపురం

## ఏలూరు సుందరీకరణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు నగరంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం తంగెళ్లమూడి నాలుగురోడ్ల సెంటరులో నిర్మిస్తున్న వాటర్ ఫౌంటేన్ ఇతర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఏలూరు నగర సుందరీకరణలో భాగంగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపధికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక కమీషనరు ఎస్.వెంకటకృష్ణ తదితరులు ఉన్నారు.

### జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు అల్లూరు పాఠశాల విద్యార్థినిలు ఎంపిక



ముదినేపల్లి. ఫిబ్రవరి 20( ప్రభాతవార్త). ఈనెల 21, 22, 23, తేదీలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి గ్రామంలో నిర్వహించనుండగా మండలంలోని అల్లూరు గ్రామం పి. ఎస్. వి .ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థినిలు ఎన్ .అశ్లేష మొదటి ప్లేయర్ గాను జి .నవ్య దీప్తి స్వార్డ్ బై గాను ఎంపిక చేసినట్టు పాఠశాల అధ్యాపకులు ఎస్ .రామోజీ మంగళవారం ఉదయం పాఠశాల నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేసినారు. అదేవిధంగా విద్యార్థినిలను పాటల పోటీలలో వారిని ప్రోత్సహించిన పి. ఈ. టి. వెంకటేశ్వరావు గ్రామ సర్పంచి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరిలో ఏ ప్రతిభ ఉందో ఎవరికి తెలియదని ప్రతిభను ప్రోత్సహించి నైపుణ్యాన్ని పెంచినప్పుడే ఉన్నత శిఖరాలను నిర్వహిస్తారని గ్రామ విద్యార్థినిలు ఈ పోటీలకు సెలెక్ట్ కావడం అభినందనీయమని అదేవిధంగా పోటీలలో గెలిచి గ్రామ యొక్క పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెరిమెళ్ళ రత్న కామేశ్వరరావు పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### భీష్మ ఏకాదశి సందర్భంగా రంగాపురంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 20....లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలోని శ్రీ భూనీల సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం నందు భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతములు అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతములకు దేవస్థానంలోనే రుసుము తీసుకుని పూజ సామాగ్రి అందజేయడం జరుగుతుందని ఆవు పాలు, పూలు మాత్రమే భక్తులు తెచ్చుకోవాలని అర్చకులు తెలిపారు. చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని ప్రత్యేకంగా వ్రతాలు ఆచరించారు. స్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో దేవస్థానం కళకలాడింది.

### టీడీపీ కష్టపడి పని చేసే ప్రభుత్వం



యలమంచిలి (పోడూరు ), ఫిబ్రవరి 20, ప్రభాత వార్త : మండలంలోని బూరుగుపల్లి కె ఎస్ పాలెం గ్రామాలలో మన పాలకొల్లు మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేసి కష్టపడి పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. వరద ముంపు సమయంలో గానీ, కోవిడ్ సమయంలో గానీ ప్రభుత్వం మీకు సహాయం చేయకపోయినా అధికారంలో ఉన్నా లేకపోయినా మేమే మిమ్మల్ని స్వయంగా పరామర్శించి వెళ్ళడం జరిగింది అని, వరద సమయంలో కూడా కూరగాయలు నిత్యవసరాలు కూడా అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిశెట్టి పెద్ది రాజు, బోనం నాని, రంగయ్య నాయుడు, కడలి రాజా నరసింహ రావు, కడలి గోపాలరావు, బండి శ్రీను, పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి

### విద్యార్థుల అస్వస్థతపై ఆగ్రహం



జీలుగుమిల్లి, ఫిబ్రవరి–20, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మంగళవారం పరిశీలించారు. బాలుర వసతి గృహం లో ఆదివారం కలుషిత ఆహారం తిని అస్వస్థత కు గురై, చికిత్స పొందిన విద్యార్థులను జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పరామర్శించారు. ఈ సంధర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహం లో విద్యార్థులకు వంటలు చేసే వంట గదిని పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆదివారం వండిన చికెన్ కర్రీ తీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ సరిగ్గా వండక పోవడం లేదా మంచి చికెన్ తెవకపోవడం కారణాలు వల్లే విద్యార్థులు అస్వస్థత కు గురై వుంటారని అన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందిని మందలించారు. వసతి గృహానికి సరఫరా చేసే కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్, నిత్యవసర వస్తువులు నాణ్యంగా ఉండటం లేదని పలువురు తెలపగా కాంట్రాక్టర్ అందించే వాటి పై వివరణ ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని సిబ్బంది ని హెచ్చరించారు. అదే విధంగా ఆ రోజు కొంతమంది బయట నుంచి తెచ్చుకున్న నాన్ వెజ్ ఆహారం తిన్నట్లు తన దృష్టికి వచ్చిందని బయట నుంచి తెచ్చుకొని తిన్న ఫుడ్ వల్ల కూడ ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు అస్వస్థత కు గురయ్యే అవకాశాలు లేకపోలేదని అన్నారు. .బయట ఫుడ్ ను ఎట్టి పరిస్థితుల్లో వసతి గృహంలోకి రాకుండ చర్యలు తీసుకోవాలని సిబ్బంది కి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ డిఎస్ఓ నాగేంద్ర, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఒ మేరీ కేథరిన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రామరాజు, తహశీల్దార్ అర్ వి.వెంకటేశ్వరావు, ఎంపీడీఓ కెవిమ్ మంగ తాయారు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం అపరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలి

### ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్



జీలుగుమిల్లి, ఫిబ్రవరి–20, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి ఎస్టి బాలుర వసతి గృహంలో 42 మంది విద్యార్థులు ఆహార కలుషితం వల్ల అస్వస్థతకు గురైన సంఘటనలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ మంగళవారం వసతి గృహాన్ని తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన వసతి గృహంలో అన్ని గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో ఎక్కడ పెడితే అక్కడ చెత్త పేరుకు పోవడం, సరైన ఫ్యాన్లు లేకపోవడం, మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉండడం పట్ల సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణ మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వసతి గృహంలో ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. ఆదివారం సాయంత్రం విద్యార్థులు తిన్న చికెన్ నాణ్యమైంది కాకపోవడం వల్లే విద్యార్థులు వాంతులు విరోచనాలకు గురై ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. వసతి గృహంలో అపరిశుభ్రతపై ఏటిడబ్ల్యుఓ, ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిడి పివిఎస్ నాయుడును ఆదేశించారు. అంతకు ముందు ఆయన విద్యార్థులతో సమావేశం అయ్యి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో వసతి గృహంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల మెయింటినెన్స్ పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డిఓ అద్దయ్య, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, సిఐ క్రాంతి కుమార్, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో వాలంటీర్లదే కీలక పాత్ర



కాళ్ల ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త) :అవినీతిని పారద్రోలి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయం వ్యవస్థకు నాంది పలికిందని ఎంపీపీ పి. శిరీష విశ్వనాథరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్ళ, పెదఅమిరంలలో 298 మంది వాలంటీర్లకు సేవా మిత్ర - సేవారత్న - సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. కాళ్ల -1,2, కాళ్ళకూరు, దొడ్డనపూడి-1,2, ఏలూరుపాడు-1,2, జువ్వలపాలెం, కలవపూడి, మాలవానితిప్ప సచివాలయ వాలంటీర్లకు కాళ్లలో పెదమిరం, వేంపాడు, కోపల్లె, బొండాడ, బొండాడ పేట,ఆనందపురం, ఎల్. ఎన్. పురం, సీసలి, వాలంటీర్లకు పెదమిరంలో వాలంటీర్లకు కాళ్లలో పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదిరాజు వెంకట సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కరోనా కష్ట కాలంలో వాలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు మాట్లాడుతూ వాలంటీర్లకు పురస్కారాలు పురస్కారాలు అందించడం గర్వించదగిందన్నారు. సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు మాట్లాడుతూ అన్ని గ్రామాల వాలంటీర్లకు తమ గ్రామంలో పురస్కారాలు అందించటం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో జవ్వాది కిషోర్, సత్యనారాయణ, కొలుకులూరి ధర్మరాజు, మన్నే నాగరాజు గొల్ల వెంకట సత్యనారాయణ (పండు), తానింకి నాగరాజు, గనేశ్న రాంబాబు, సుంకర వెంకట సత్య శ్రీ భోగేశ్వరరావు, మాదాసు వెంకటేశ్వరరావు, బాలు, చిన్నాపురపు రాంబాబు, గుండా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 19: గణపవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు( వాసు బాబు) గణపవరం మండలం, అర్ధవరం ఆర్%డ%బీ రోడ్డు పనులును, అర్ధవరం గ్రామంలో 47.60 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయంను 23.94 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రంను 20.00 లక్షలు వ్యయంతో గడపగడపకు -మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిసి రోడ్ల ను ప్రారంభించారు అప్పన పేట గ్రామంలో 20. లక్షల వ్యయంతో గడపగడపకు -మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిసి రోడ్లును గణపవరం మండలం,మల్లపురాజపేట గ్రామంలో 47.60 లక్షలు వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయంనుఎస్. కొండేపాడు గ్రామంలో 47.60 లక్షలు వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయంను జల్ జీవన్ మిషన్ నిధుల్లో భాగంగా 60.00 లక్షల వ్యయంతో ఉండి కాలువ నుండి ఎస్. కొండేపాడు గ్రామం వరకు నిర్మించిన పైపు లైన్ మరియు పంపు హౌస్ నుమొయ్యేరు గ్రామంలో 20. లక్షలు అంచనా వ్యయంతో గడపగడపకు -మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైన్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సూర్య బలిజ కార్పొరేషన్ చైర్ పర్సన్ శెట్టి అనంత లక్ష్మి ఎం.పి.పి. దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము,)వై సి పి కన్వీనర్ దండు రాము అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ ప్రముఖ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

# ఈ-చలానాల రద్దుకై రిలే నిరాహార దీక్షలకు సిద్ధం

ప్రభాతవార్త–ఏలూరు :ఏలూరు పాత బస్టాండ్ సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేసిన స్టాప్ లైన్, సీసీ కెమెరాలు క్రమబద్ధీకరించాలని, ఆటోలు, క్యాబ్లపై విధించిన ఈ–చలానాలను రద్దు చేయాలని కోరుతూ, ఈ నెల 22, 23 తేదీలలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో ఆటో, క్యాబ్ డ్రైవర్లందరూ పాల్గొనాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జె గోపి విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి–22, 23 తేదీలలో రిలే నిరాహార దీక్షలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్.శివాజీ, ముజఫర్ అహ్మద్ ప్రారంభిస్తారని తెలియజేశారు. ఏలూరు నగరంలో దాదాపు పదివేల మంది ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లు స్వయం ఉపాధిగా ప్రయాణికులకు సేవలందిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న ఆటో, క్యాబ్ డ్రైవర్ల పై ఏలూరు నగరంలో ఈ–చలానాలను విధించి వారి ఆదాయాలను కొల్లగొట్టడం అన్యాయమని, ఈ–చలానాలను భేషరతుగా రద్దు చేయాలని జే.గోపి డిమాండ్ చేశారు. 300 రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు ఈ–చలానాలు విధించడంతో ఆటో, క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షల కరపత్రాలను స్థానిక సిఐటీయూ జిల్లా ఆఫీసు నందు ఫెడరేషన్ నాయకులు మెరుగు రాఘవ, బివివి ఆంజనేయులు, రమేష్, చౌదరి, శివ విడుదల చేశారు.



# పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన భారత్ సంతతి చిన్నోడు!




## ప్రపంచ క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర సృష్టించిన అశ్వథ్ కౌశిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు భారత్ సంతతికి చెందిన ఒక చిన్న పిల్లవాడు చుక్కలు చూపించాడు. అంతేకాకుండా ఎత్తుకు పై ఎత్తు వేసి గ్రాండ్‌మాస్టర్‌ను మట్టికరిపించి క్లాసికల్ చెస్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. భారత్ సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్ తన కంటే వయసులో దాదాపు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను ఖంగుతినిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. స్విడ్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌థాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన 8 ఏళ్ల 6 నెలల 11 రోజులు కలిగిన అశ్వథ్ కౌశిక్ పోలెండ్ గ్రాండ్‌మాస్టర్, 37 ఏళ్ల వయస్సు కలిగిన జసెక్ స్టొపాకుతో ఆడుకున్నాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డుగా నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్ తన ప్రత్యర్థి బల్గేరియాకు చెందిన 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పాప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంత వరకూ రికార్డు. తాజాగా అశ్వథ్ ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌లో 37,338వ ర్యాంకు కలిగిన అశ్వథ్ భారత్ మూలాలు ఉండటం విశేషం. 2017లో అశ్వథ్ కుటుంబం సింగపూర్ వలస వెళ్లింది. జసెక్‌ను ఓడించిన తర్వాత సింగపూర్ చెస్ ఫెడరేషన్ సీఈవో, మాజీ గ్రాండ్‌మాస్టర్ కెవిన్ గో అశ్వథ్‌పై ప్రశంసలు కురిపించాడు. అతడి విజయం ఎంతో మంది చిన్న పిల్లలకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. అశ్వథ్ విజయంపై అతడి తండ్రి శ్రీరామ్ కౌసిక్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ క్షణాల్లో ఒకటని రాశాడు.




# ఐదుగురు ఒకేసారి ఆటకు గుడ్ బై

## మంచి ఆటగాళ్లను కోల్పోయిన టీమ్ ఇండియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2023-24 చివరి దశకు చేరుకుంది. అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌తో ఐదుగురు దేశవాళీ టాప్ క్రికెటర్లు రిటైర్ కాబోతున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బంగాల్ కెప్టెన్ మనోజ్ తివారీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. బీహార్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం తన 19 ఏళ్ల కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. బంగాల్ తరపున 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 47.86 యావరేజ్‌తో 10,195 పరుగులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 30 శతకాలు కూడా ఉండటం విశేషం. తివారీ గతంలో టీమ్ ఇండియాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టీమ్ ఇండియా వెటరన్, ఝార్ఖండ్ ప్లేయర్ సౌరభ్ తివారీ కూడా క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం తన 17 ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికాడు. ఝార్ఖండ్ తరపున 115 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ 22 శతకాలు బాది 8,030 పరుగులు చేశాడు. భారత్ తరపున 3 వన్డేలు కూడా ఆడాడు. కాగా టీమ్ ఇండియా ఓపెనర్, విదర్భ మాజీ కెప్టెన్ ఫైజ్ ఫజల్ కూడా డొమెస్టిక్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ రంజీ ట్రోఫీ సీజనులో హరియాణాతో మ్యాచ్ ఆడిన అనంతరం క్రికెట్ ఆటకు బై చెప్పినట్లు ప్రకటించాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడిన అతడు 24 శతకాలు, 39 అర్థ శాతకాల సాయంతో 9,183 పరుగులు సాధించాడు. ఇతడు కూడా 2106లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోని కెప్టెన్సీ టీమ్ ఇండియా తరపున అంతర్జాతీయ ఆరంగేట్రం చేశాడు. అలాగే టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్, మరో ఝార్ఖండ్ క్రికెట్ ఆటగాడు వరుణ్ అరోన్ కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం క్రికెట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. 2008లో ఫస్ట్ క్లాస్ ఆరంగేట్రం చేసిన వరుణ్ 65 మ్యాచ్‌లు ఆడాడు. 168 వికెట్లు తీశాడు. ఇందులో ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. అదేవిధంగా భారత్ ఫాస్ట్ బౌలర్, ముంబాయి వెటరన్ పేసర్ ధవల్ కులకర్ణి కూడా క్రికెట్ ఆటకు ముగింపు పలికాడు. రంజీ ట్రోఫీ 2023-24 సీజన్ అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుండి తప్పుకోనున్నట్లు తెలిపాడు. ముంబాయి తరపున ఇప్పటి వరకూ 95 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 281 వికెట్లు తీశాడు. 2016లో ధోని సారధ్యంలోనే టీమ్ ఇండియా తరపున కులకర్ణి ఆరంగేట్రం చేశాడు. అతడికి ధోనీ నుండి కూడా మంచి సపోర్టు సైతం ఉండటం విశేషం. కానీ తర్వాత కులకర్ణి అనివార్య కారణాలతో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది.

# రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశవాళీ క్రికెట్‌లో మంచి పాపులర్ అయిన రంజీ ట్రోఫీ-2024 తుది అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్‌ల నుండి ముంబై, ఆంధ్రా, విదర్భ, కర్నాటక, బరోడా, తమిళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ జట్లు నాకౌట్ బెర్తులు దక్కించుకున్నాయి.

దీంతో మంగళవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. క్వార్టర్ ఫైనల్ 1 కింద నాగ్‌పూర్‌లో విదర్భ, కర్నాటక జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 2 కింద ముంబైలో ముంబై, బరోడా జట్ల మధ్య, క్వార్టర్ ఫైన్ 3 కింద కోయంబత్తూర్‌లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 4లో భాగంగా ఇండోర్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గాపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది. రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్‌పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుంది.

ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసీ గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూరులోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్టట జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఇక నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు తలపడనున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ చానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. కానీ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టివీతో పాటు, జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎన్ క్రిక్ఇన్ఫోలో లైవ్ స్కోరును తెలుసుకునే అవకాశం ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి.

# ముక్కోణపు సిరీస్ కోసం భారత్‌కు నేపాల్ క్రికెట్ జట్టు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేపాల్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అసోసియేట్ దేశైనా, స్టార్ ప్లేయర్లు లేకున్నా, ఆ దేశంలో క్రికెట్‌ను ఆరాధిస్తారు. నేపాల్ ఏ దేశం మీదనైనా మ్యాచ్ ఆడితే ఆ దేశ అభిమానులు భారీగా తరలిరావడం సర్వసాధారణంగా జరుగుతుంది. సరైన స్టేడియం లేకున్నా నిలబడి మ్యాచ్ చూస్తూ క్రికెట్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటారు. కొన్ని సందర్భాల్లో క్రికెట్ లవర్స్ చెట్టు ఎక్కి మ్యాచ్‌లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నేపాల్‌కు భారత విదేశాంగ మంత్రి బంపర్ ఆఫర్ ఇచ్చారు. భారత్ క్రికెట్ మైదానాన్ని నేపాల్ క్రికెట్ జట్టు తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోవచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ క్రికెట్‌కు గత నెలలో శుభవార్త చెప్పారు. ఈ నేపథ్యంలోనే 120 ప్రపంచ కప్ 2024 కోసం ట్రై సిరీస్ కోసం భారతదేశంలో పర్యటించాలని నేపాల్ క్రికెట్ జట్టు సిద్ధవుతోంది. నేపాల్ జట్టు గుజరాత్, బరోడాలతో కలిసి ముక్కోణపు సిరీస్‌ను ఆడుతోంది. మొత్తం ఈ సిరీస్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 7 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్ మార్చి 31 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుతుంది. ఈ సిరీస్‌కు ఫ్రెండ్‌షిప్ కప్ అని పేరు పెట్టారు. మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 1 గంటల నుండి ప్రారంభమవుతాయి. టీ 20 వరల్డ్ కప్‌కు నేపాల్ ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆసియా క్వాలిఫయర్స్ పోరులో యూఏఈను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన నేపాల్, తొలిసారి టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్‌తోనేపాల్ గ్రూప్ డిలో ఉంది. జూన్ 1వ తేదీ నుండి 29వ తేదీ వరకూ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

# రూ.లక్ష వరకు టాక్స్ నోటీసుల ఉపసంహారణ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలకు తగ్గట్టుగా 2015-16 మదింపు సంవత్సరం వరకు ఉన్న పన్ను నోటీసుల ఉపసంహారణకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) సిద్ధం అవుతోంది. అప్పటి వరకు ఉన్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఒక్కో పన్ను చెల్లింపుదారుకు రూ.లక్ష వరకు ఉన్న పన్ను బకాయి నోటీసులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, పన్ను బాకీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2010-11 ఆర్థిక సంవత్సరం వరకు రూ.25వేల మేర, 2011-12 నుంచి 2015-16 నాటికి ఉన్న రూ.10వేల లోపు నోటీసులను వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. వీటి విలువ మొత్తం రూ.3,500 కోట్ల మేరకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే సిబిడిటి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది జనవరి 31 నాటికి ఆదాయపు, సంపద, బహుమతి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు రూ.లక్షకు లోబడి ఉన్నప్పుడు వాటిని నిలిపివేయాలని ఆదేశాలకు ఇచ్చింది. రూ.లక్ష పరిమితి అసలు పన్ను బాకీ, దానిపై వడ్డీ, అపరాధ రుసుము, సెస్, సర్‌ఛార్జీ తదితరాలన్నీ కలిపిఉంటాయి. టిడిఎస్, టిసిఎస్ చేసిన వారికి ఇచ్చిన డిమాండ్ నోటీసులకు ఈ నిబంధన వర్తించదు. నోటీసులను ఉపసంహరించుకున్నంత మాత్రాన




రీఫండ్‌ను క్లెయిం చేసుకోవడం సాధ్యం కాదు. అసెసీలు ఆదాయపు పన్ను విభాగం వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమకు ఇప్పటికే ఏమైనా పన్ను బాకీ నోటీసులు వచ్చాయా అన్నది చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఇటీవలమాట్లాడుతూ, పన్నువివాదాలు దాదాపు 1.11 కోట్ల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు.

# డీజిల్ ఎగుమతులపై హూతీ దాడుల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలపై చేపట్టిన దాడులు భారత్ డీజిల్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. 2022లో ఇదే నెలతో పోలిస్తే ఈ మార్గంలో అత్యంత తక్కువగానే రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కారణంగా యూకే, ఐరోపా దేశాలకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు రిఫైనరీల నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువ కావడంతో పశ్చిమ దేశాలకు సరఫరా కంటే తూర్పు దేశాలకు విక్రయించడం ఆర్థికంగా కొంత లాభదాయకంగా మారింది. వోర్టెక్సా లిమిటెడ్ డేటా ప్రకారం జనవరి తొలి రెండు వారాలతో పోలిస్తే పశ్చిమ దేశాలకు చమురు ఎగుమతి 90శాతం తగ్గిపోయింది. ఇది రోజుకు 18వేల బ్యారెల్స్‌కు మాత్రమే పరిమితమైంది. దీనికి నౌకల్లో రవాణా ఛార్జీలు గణనీయంగా పెరగడమే ప్రధాన కారణం. 'ఐరోపా, అట్లాంటిక్ సముద్రంవైపు వెళ్లే నౌకలు హూతీల కారణంగా కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పోలిస్తే తూర్పున సింగపూర్ ప్రాంతంవైపు విక్రయించడం లాభదాయకంగా ఉంది' అని నిపుణులు చెబుతున్నారు. భారత్ నుంచి ఫిబ్రవరి నెలలో డీజిల్ వంటి ఇంధనం ఐరోపాలోకి వెళ్లలేదు. ఒక్క షిప్‌మెంట్ మాత్రం యూకేకు చేరుకొంది. ఇటీవలే మార్లిన్ సిసిలీ, మార్లిన్ లా ప్లాటా నౌకలు భారత్‌లో ఇంధనం నింపుకొని రోటర్‌డామ్ వైపు బయల్దేరాయి. మరోవైపు బంగ్లాదేశ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు భారత్ డీజిల్ ఎగుమతులు పెరిగినట్లు వోర్టెక్సా డేటా చెబుతోంది. యుకె, ఐరోపా దేశాలతో భారత్ చేసే 80శాతం వాణిజ్యం ఎర్ర సముద్ర మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. రష్యా నుంచి భారత్‌కు వచ్చే ముడి చమురు కూడా రూట్ మారిస్తే, ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హూతీలపై దాడులు చేసేందుకు అమెరికా చేపట్టిన సైనిక సంకీర్ణంలో భారత్ చేరలేదు. కానీ ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలపై కన్నేసి పెట్టేందుకు ఇప్పటికే పలు యుద్ధనౌకలను అక్కడికి తరలించిన విషయం విదితమే.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 349పాయింట్లు పెరిగి 73,057 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74 పాయింట్లు పెరిగి 22,196 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ ఎన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్లూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, మీడియా, పవర్, రియాల్టీ 0.8-2శాతం చొప్పున పుంజుకోగా,




ఆటో, ఐటి, మెటల్ దాదాపు ఒక శాతం పడిపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిసాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, డాలర్ ఇన్‌ఫ్లోల కారణంగా మంగళవారం భారత రూపాయి 0.07శాతం పెరిగింది. అయితే యుఎస్ డాలర్‌లో సానుకూల టోన్, పెరుగుతున్న ముడి చమురు ధరలు పదునైన లాభాలను తగ్గించాయి.

# టెస్లా పవర్‌లో 2వేల కొత్త కొలువులు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** టెస్లా పవర్ ఇండియా ఇటీవల తన విస్తరణ ప్రణాళికలలో భాగంగా ఏకంగా 2వేల మందికిపైగా ఉద్యోగులను రిక్రూట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, సపోర్ట్ ఫంక్షన్‌లలోని వివిధ విభాగాలలో ఉద్యోగులను నియమించుకోనున్నట్లు సంస్థ ప్రకటనలో వెల్లడించింది. సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సేవలను అందిస్తున్న టెస్లా పవర్‌కంపెనీ బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను కూడా ప్రారంభించింది. కంపెనీ ఈ 2026 నాటికి దేశవ్యాప్తంగా ఈ రీస్టోర్ యూనిట్లను సుమారు ఐదు వేలకు చేర్చడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే వివిధ రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి సన్నద్ధమవుతోంది. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించడంతో భాగంగా ప్రతిభావంతులైన కొత్త ఉద్యోగులను తీసుకోనున్నట్లు, వారికి మా సహకారాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని టెస్లా పవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కవిందర్ ఖురానా అన్నారు.




# వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులపై నిషేధం యధాతథం: కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశీయంగా ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి గత యేడాది ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం, ఇది మార్చి 31, 2024 వరకు కొనసాగుతుందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ మంగళవారం తెలిపారు. గత యేడాది ఉల్లి ధరలు ఎక్కువగా ఉండడంతో వాటి ధరలను కట్టడి చేయడంతో పాటు, ఉల్లి లభ్యతను పెంచడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ యార్చ 31, 2024 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధంవిధించింది. అయితే ప్రస్తుతం ధరలు కొంతమేరకు అదుపులో ఉండడంతో నిషేధాన్ని తొలగిస్తారని ఊహాగానాలు వచ్చాయి. దీనిపై తాజాగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి స్పష్టతనిచ్చారు. దేశంలో ఉల్లిని తక్కువ ధరలో అందించడానికి, ప్రజలందరికీ లభ్యత విషయంలో సమస్యలు రానీయకుండా చూడడానికి నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఇటీవల శీతాకాలంలో ఉల్లి పంట విస్తీర్ణం తక్కువగా ఉండడం, పటం దిగుబడి ఆశించిన మేరకు వచ్చే అవకాశం లేకపోవడంతో మార్చి 31 తర్వాత కూడా నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2023 రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి 22.7 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. ఇంతకుముందు దేశంలో ఉల్లి ధరలు భారీ స్థాయికి చేరడంతో 2023 ఆగస్టులో, డిసెంబరు 31, 2023 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించారు. 2023 అక్టోబర్‌లో, వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి రిటైల్ మార్కెట్‌లలో బఫర్ ఉల్లిపాయ స్టాక్‌ను కిలోకు రూ.25 సబ్సిడీ రేటుతో విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది.



# విభోర్ స్టీల్ షేర్లు భేష్

**ముంబై, ఫిబ్రవరి 20:** స్టీల్ పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఐపిఒలో ఇష్యూ ధర రూ.151 కాగా, ఎన్ఎస్ఇలో ఈ షేరు 181.46 శాతం పెరిగి రూ.450 వద్ద లిస్టయింది. బిఎస్ఇలో 178.81 శాతం పెరిగి రూ.421 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తర్వాత షేరు విలువ 192.72 శాతం పెరిగి రూ.442 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒలో కనీసం రూ.14,949తో 99 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని విభోర్ స్టీల్ ట్యూబ్స్ నిర్దేశించింది. దీంతో లిస్టింగ్‌లో ఇన్వెస్టర్లు ఒక్కో లాట్‌పై రూ.27,126 లాభాన్ని పొందారు. అప్పర్ సర్క్యూట్ వద్ద రూ.28,809 ఆర్జించినట్లయింది. లిస్టింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ బిఎస్ఇలో రూ.838.14 కోట్లుగా నమోదైంది. ఈ ఐపిఒ ఫిబ్రవరి 13-15 మధ్య జరిగింది. షేర్ల ధరల శ్రేని రూ.141-151గా నిర్ణయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ తెలిపింది. భారీ ఇంజినీరింగ్ పరిశ్రమల్లో ఉపయోగించే అత్యున్నత నాణ్యత కలిగిన స్టీల్ ట్యూబులు, పైపులను ఈ కంపెనీల తయారు చేస్తుంటుంది. చమురు, నీరు, గ్యాస్ సరఫరా చేసే వాటితో పాటు వ్యవసాయ అవసరాలకోసం వినియోగించేపైపులనూ అందిస్తుంది. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసే లోహపు బ్యారియర్లను తయారు చేస్తుంది. జిందాల్ పైప్స్‌ను ఈ కంపెనీ ప్రధాన కస్టమర్లలో ఒకటి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.